PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA

Regd. No. 1118

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

మద్రాసు
సోమవారం
6—8—'73

సంపుటం: 60
సంచిక: 125

పుటలు 4 వెల: 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

ఆంధ్రపత్రిక చందా వివరాలు

(ఆదివారం సంచికతో సహా)	విజయంద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సరం చందా	58—00	66—00
అర్ధ సంవత్సరం చందా	29—00	33—00
3 నెలల చందా	14—50	16—50
నెల చందా	4—88	5—60

గమనిక:—సొమ్ము ముందుగా చెల్లించిన వారికే పై చందా రేట్లు వర్తించును.

ఆరోగ్యకరము పుష్టికరము అయిన సరిములకు
సాధన శుక్రసంజీవిన్
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & అపోషణ
సాధన ఔషధాయుర్వేదశాల

మదరాసు నగర వార్తలు

తమిళనాడు ప్రభుత్వోద్యోగులకూ, రాష్ట్రంలోని అఖిల భారత సర్వీసు ఉద్యోగులకూ గృహ నిర్మాణానికీ, గృహాల లేక ఫ్లాట్‌ల కొనుగోలుకూ యిచ్చే రుణాల గరిష్ఠ పరిమితిని పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్వంతంకొని యిల్లు కట్టేవారికిచ్చే రుణాన్ని రు. 55 వేలనుండి రు. 70 వేలకూ, ఇళ్ళు లేక ఫ్లాట్‌లు కొనుగోలుచేసే వారికి యిచ్చే రుణాన్ని రు. 47 వేలనుండి 60 వేలకూ పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్ళుగల వారికి ఆ యిళ్ళలో అదనపు నివాస వసతి కల్పించేందుకు ఇస్తున్న రుణాన్ని రు. 15,000 నుండి రు.20,000 పెంచారనికూడ నిర్ణయించటం జరిగింది.

* * *

గత శుక్రవారంనాడు పట్టాభిరాం స్టేషన్‌లో తిరువళ్లూరు స్పెషల్‌ను వెనుక నుండి వచ్చి గుద్దిన తిరువతి ప్యాసింజర్ ఇంజను డ్రైవర్‌ను అరెస్టుచేసి బెయిలుపై విడుదల చేశారు.

* * *

తమిళనాడుకు ఆగస్టు నెల గోధుమ కోటాను కేంద్రం 10 వేల టన్నులకు తగ్గించింది. జూన్ కోటా 20 వేల టన్నులు కాగా జులై కోటా 15 వేల టన్నులు.

తమిళనాడుకు లెవీ పంచదార కోటా కూడ ఈ నెలలో 400 టన్నులు తగ్గించబడింది. ఆగస్టు నెల కోటా 10,100 టన్నులు.

* * *

లోకసభ సంఖ్యాబలాన్ని పెంచే 31 వ రాజ్యాంగ సవరణ బిల్లునూ తమిళనాడు శాసనసభ నిన్న ధృవీకరించింది. ఈ సవరణ కారణంగా లోకసభలో తమిళనాడుకు మరొక స్థానం అదనంగా లభించగలదు. ప్రస్తుతం లోకసభలో తమిళనాడు ప్రతినిధుల సంఖ్య 39.

* * *

కరుణానిధి మంత్రివర్గంపై నిన్న శాసనసభలో ప్రతిపాదించబడిన అవిశ్వాస తీర్మానం, ప్రభుత్వ విధానాలకు అసమ్మతి తెలిపే తీర్మానంగా ఆగస్టు 7 వ తేదీన చర్చ ప్రారంభం కాగలదని సభాపతి పులవర్ గోవిందన్ నిన్న తెలిపారు.

* * *

వెంగల్పట్టు, ఉత్తర, దక్షిణ ఆర్కాటు జిల్లాలలో లియ్యం రవాణాపైగల నిర్బంధాలు గత 1 వ తేదీనుండి తొలగించబడ్డాయని ఆహారమంత్రి శ్రీ నారాయణస్వామి నిన్న రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

* * *

చిత్తూరునుండి మద్రాస్ వస్తున్న ఒక జీపుకు సుంకువారిసత్రంవద్ద నిన్న సంభవించిన ప్రమాదంలో జీపును నడుపుతున్న చిత్తూరు మెకానిక్ బాబు అనే వ్యక్తి మరణించాడు.

అదే జీపులో ప్రయాణం చేస్తున్న ఒక బస్సు కంపెనీ యజమాని శ్రీ రామానుజులు నాయుడు, డ్రైవర్ ఉపేంద్ర రెడ్డి గాయపడ్డారు. వీరిని ఇక్కడ జనరల్ హాస్పిటల్లో చేర్చారు.

ఎద్దు బండిని గుద్దుకోకుండా తప్పించే ప్రయత్నంలో డ్రైవర్‌కు బండిపై అదుపు తప్పటంతో జీపు తలక్రిందులైందని తెలుస్తున్నది.

* * *

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రైవేట్‌గా చదువుకొని డిగ్రీ తీసుకొన్న శ్రీ ఎ.ఎన్. సుబ్రమణ్యం అనే రైల్వే ఉద్యోగి లా కాలేజీలో 1971—72 బి.జి.ఎల్. కోర్సులో చేరారు. ప్రైవేటుగా చదువుకొన్న చదువును మద్రాసు విశ్వవిద్యాలయం గుర్తించదని, అందువల్ల ఆయన బి.జి.ఎల్. కొనసాగించరాదని సెప్టెంబరులో లీగల్ స్టడీస్ డైరెక్టర్ నుంచి తాఖీదు వుళ్ళింది. దానిమీద హైకోర్టులో పిటిషన్ చేయగా న్యాయమూర్తి శ్రీ టి.రామప్రసాదరావు దానిని కొట్టివేశారు. కాలేజీ ఫీజులు కట్టి చేరినంతమాత్రాన విశ్వవిద్యాలయం నిబంధనలు, అర్హతలను అతిక్రమించే అవకాశం లేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

లోకో సిబ్బంది సమ్మె విరమణకు ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు:

ఢిల్లీకి రమ్మని కార్మిక నాయకులకు రైల్వేమంత్రి ఆహ్వానం

మద్రాసు, ఆగస్టు 5:

దేశంలో వివిధ ప్రాంతాలలో సాగుతున్న రైలు ఇంజను డ్రైవర్ల సమ్మెను విరమింపజేసేందుకు ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

రైల్వేలమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కార్మిక నాయకుడు శ్రీ ఆనందన్ నంబియార్‌ను, మరికొందరు సమ్మెనాయకులను ఢిల్లీకి చర్చల నిమిత్తం రావలసిందిగా ఆహ్వానించారు.

వారు నేడే బయలుదేరుతున్నట్లు మార్క్సిస్టుకమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి నేడు తెలియజేశారు.

తూర్పు మండలంలో వున్న లోకోసిబ్బంది నాయకులను కూడా ఢిల్లీకి వారివెంట రప్పించేందుకు గాను ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ రామమూర్తి చెప్పారు.

"కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డితో ఇక్కడ గతరాత్రి నేను, శ్రీ ఆనందన్ నంబియారు సుదీర్ఘమయిన చర్చలు జరిపి వున్నాము. ఢిల్లీకి వస్తున్న కార్మిక నాయకులను అరెస్టు చేయడం జరుగదని రైల్వేల మంత్రి శ్రీ మిశ్రా, కార్మికమంత్రి శ్రీ రఘునాథరెడ్డి ఇరువురూ కూడా హామీనిచ్చారు."

దక్షిణరైల్వేలేబరుయూనియన్ (మద్రాసు) అధ్యక్షులు, ఎం. పి. అయిన శ్రీ ఎం. కల్యాణసుందరం కూడా శ్రీ రఘునాథరెడ్డితో గతరాత్రి చర్చలు సాగించారు.

నేడొక ప్రకటనలో శ్రీ కల్యాణసుందరం లోకో సిబ్బంది సంఘం ప్రతినిధులను కలుసుకునేందుకు, పరిష్కారానికి కృషి చేసేందుకు కార్మికమంత్రి అంగీకరించారని తెలిపారని వెల్లడించారు. సమ్మెదారుల నాయకులతో చర్చలు జరిపేందుకు రైల్వేలమంత్రి తమకు అధికారమిచ్చారని శ్రీ రెడ్డి తెలియజేసినట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా సమ్మెనాయకులు ఈ అవకాశం ఉపయోగించుకుని శీఘ్ర పరిష్కారం సాధించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంకా ఇలా పేర్కొన్నారు.

"అసలే మన ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నది. ఆహార పరిస్థితి విషమిస్తున్నది. దానికితోడు రైల్వే సర్వీసులు నిలిచిపోతే తీవ్రపరిణామాలు ఏర్పడగలవు.

"రైల్వేలమంత్రి సహచరుల జాతీయ సమాఖ్య నాయకులతోను, అఖిల భారత రైల్వే సహచరుల సమాఖ్య నాయకులతోను జరిపిన చర్చలు ఫలించలేదు. అవి గుర్తింపు పొందిన యూనియన్లు అనే కారణం చూపి చర్చలు సాగించడం వ్యర్థ ప్రయత్నమేనని తేలింది.

"లోకో సిబ్బంది సంఘం అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఇందుకు నిదర్శనం డ్రయివర్లు, ఫైర్‌మన్‌లు అరెస్టు కావడం, ప్రభుత్వ దమన చర్యలకు తట్టుకోగలగడం.

"సంఘం ప్రతినిధులను రైల్వేమంత్రి కలుసుకుని మామూలు స్థితి పునరుద్ధరణకు కృషి చేయాలి."

ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

డ్యూటీలకు తిరిగి హాజరు కావలసిందిగా రన్నింగ్ స్టాఫ్‌కు జాతీయ రైల్వేలమజ్దూర్ యూనియన్ అధ్యక్షులు, సోషలిస్టుపార్టీ చెయిర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఒక విజ్ఞప్తి చేశారు.

"సిబ్బంది కోర్కెలు న్యాయమయినవి. పరిష్కారం అవసరమే. అయితే అన్ని తరగతుల రైల్వే సహచరుల విస్తృత కార్యాచరణ ద్వారానే చెప్పదగిన పరిష్కారం సాధ్యం."

"మా యూనియన్ జాతీయ సమాఖ్య ద్వారా సిబ్బందిని వేధించడం, ప్రాసిక్యూట్ చేయడం వంటివి జరుగకుండా తాయశక్తులా కృషి చేస్తుంది" అని వివరించారు.

మైసూరు శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ టి. ఎన్. నరసింహమూర్తి ఒక విజ్ఞప్తి చేస్తూ, ఆహార ధాన్యాల అత్యవసర రవాణా ఆవశ్యకతదృష్ట్యా సమ్మెను విరమించవలసిందిగా కోరారు. రైల్వేలలో కనీసం పదేండ్లపాటు సమ్మెలను నిషేధించాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

లోకో కార్మికుల సమ్మె సందర్భంగా మైసూరు రాష్ట్రంలో దేశరక్షణ నిబంధనల క్రింద 11 మంది అరెస్టు అయ్యారని బెంగుళూరులో పోలీసు అధికారులు వెల్లడించారు.

శివ భక్తుని విపరీత చర్య

రాజమండ్రి, ఆగస్టు 5: బొంబాయికి చెందిన శ్రీ గోవింద మోతీలాల్ అనే రాజపుత్రుడు శివునిపై తనకున్న భక్తిని వెల్లడించటానికి ఇక్కడ ఒక విపరీత చర్యకు పూనుకున్నాడు.

ఇతను గోదావరి రేవులో స్నానం చేసి పుష్కరగిరిరేవు వద్దగల శివలింగాన్ని పూజించేందుకు వెళ్ళాడు. పాలామంది భక్తుల సమక్షంలో అతను తన పురుషాంగాన్ని బ్లేడుతో కోసివేసి శివునికి అర్పించాడు.

ఈ సమాచారం అందగానే పోలీసులు వచ్చి అతనిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఇతను ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తాను శివభక్తుడని, శివ ప్రీతికోసం తాను ఈ పని కావాలనే చేశానని 35 ఏండ్ల మోతీలాల్ పోలీసులకు చెప్పాడు. ఇతను గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలోనే వుంటున్నట్లు తెలుస్తున్నది. ఈవిధమైన చర్య కనీ వినీ ఎరగమని ఈ ప్రాంత ప్రజలు అనుకుంటున్నారు. (స్వ. వి.)

ఇంఫాల్‌లో పోలీసు కాల్పులు

ఇంఫాల్, ఆగస్టు 5 : ఇక్కడి ప్రధాన వ్యాపార కేంద్రంలో దుకాణాలకు నిప్పుపెట్ట ప్రయత్నించిన అల్లరిమూకలపై పోలీసులు గతరాత్రి కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఒకరికి తీవ్రంగా బుల్లెట్ గాయాలైనాయి.

రాళ్ళు విసురుతున్న మూకలో పోలీసులకి జరిగిన సంఘర్షణలో పోలీసులతో సహా చాలామంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరు తీవ్రమైన గాయాలకు గురైనారు. గాయపడ్డ వారిని ఆసుపత్రిలో చేర్చారు.

ఇప్పుడిక్కడ పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలియజేశారు. బజారు ప్రాంతంలో అధికారులు 144వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఇవి 10 రోజులు అమలులో ఉంటాయి. పోలీసులు, మణిపూర్ రైఫిల్సువారు ఆ ప్రాంతాన్ని కవాతు కాస్తున్నారు.

గతరాత్రి సంఘటనలో 16 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

కంబోడియాపై అమెరికన్ దాడులు: సుప్రీంకోర్టు అనుమతి

వాషింగ్టన్, ఆగస్టు 5: కంబోడియాపై బాంబులుదాడిని అమెరికా కొనసాగించాలన్న అనుమతిస్తూ అమెరికన్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 8 మంది నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. బాంబుల దాడిని వెంటనే నిలుపు చేయాలని 9 వ న్యాయమూర్తి విలియం డగ్లస్ యింతకుముందు యిచ్చిన తీర్పు, ఈ తీర్పు ద్వారా రద్దు చేయబడింది.

మానవాళి ప్రాణాలను రక్షించవలసిన అవసరం దృష్ట్యా కంబోడియాపై దాడిని వెంటనే నిలుపు చేయాలని న్యాయమూర్తి డగ్లస్ తను ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వు జారీ అయిన తరువాత కూడ నిన్న అమెరికన్ దాడులు కొనసాగాయి.. ఈలోపున అమెరికా ప్రభుత్వం న్యాయమూర్తి డగ్లస్ తీర్పును రద్దు చేయవలసిందని సుప్రీంకోర్టును కోరింది.

ప్రభుత్వ అభ్యర్థనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ థుర్గుడ్ మార్షల్ మిగిలిన 7 గురు న్యాయమూర్తులతో సంప్రతించి, వారందరి సమ్మతితో న్యాయమూర్తి డగ్లస్ ఉత్తర్వును రద్దు చేస్తున్నట్లు ప్రకటన చేశారు.

ఒక సుప్రీంకోర్టు న్యాయమూర్తి బాంబుల దాడిని నిలుపు చేయవలసిందని ప్రభుత్వాన్ని మొదటిసారిగా ఉత్తర్వు చేసినట్లయితే ఈ కేసు అత్యంత ఆసక్తిని రేకెత్తించింది.

ఈ కేసు ఇలా ప్రారంభమైంది: బాంబులు దాడిపై ఇంతకుముందు ఒక జిల్లా కోర్టు ఆంక్ష విధించింది. అపీల్ కోర్టుకు వెళ్లగిన ముగ్గురు న్యాయమూర్తులు ఆ తరువాత ఈ ఆంక్షపై స్టే ఉత్తర్వులు యిచ్చారు.

ఈ స్టే ఉత్తర్వులను రద్దు చేసి జిల్లా కోర్టు ఆంక్షను పునరుద్ధరిస్తూ న్యాయమూర్తి డగ్లస్ మానవతాకారణాల దృష్ట్యా బాంబుల దాడిపై ఆంక్ష విధించాల్సిన అవసరం ఉందని అన్నారు. బాంబుల దాడి వల్ల, కంబోడియా రైతో, అమెరికన్ పైలానికుడో ఎవరో ఒకరు చావవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. "యుద్ధం ప్రకటించే హక్కు అధ్యక్షునికి వుందని అందరూ అనుకుంటారు. రాజ్యాంగంలో అట్టి అధికారాలు ఆయన కిచ్చే వాక్యం ఏమీలేదు. ఆ అధికారం కాంగ్రెస్‌దే" అని న్యాయమూర్తి డగ్లస్ అన్నారు.

ఆగస్టు 15 లో బాంబుల దాడిని నిలుపు చేయాలని అమెరికన్ కాంగ్రెస్ యిదివరకే శాసనం చేసింది. ఇందుకు అధ్యక్షుడు నిక్సన్ సమ్మతించారు.

చిత్రనూరు దొంగతనం: తిరుపతి పోలీసులచే ఒక వ్యక్తి అరెస్టు

తిరుమల, ఆగస్టు 5: చిత్రనూరులోని తోటప్పలోట బంగళాలో ఇటీవల దొంగతనం చేయబడ్డ మా.20వేలబంగారు నగలను తిరుపతి పోలీసులు ఆచూకీతీసి స్వాధీనం చేసుకున్నారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ ఆర్. నాదముని రెడ్డి బంధువులకు సంబంధించి పెళ్లి ఒకటి అక్కడ జరిగినప్పుడు ఈ దొంగతనం జరిగింది. పెళ్ళివారికి చెందిన కృష్ణారెడ్డి అనే నౌఖరును ఈ సందర్భంలో పోలీసులు అరెస్టు చేశారు. (స్వ. వి.)

గుత్తసంస్థలు అంతమైతేనే సోషలిస్టు సమాజం సాధ్యం

మంత్రి శ్రీ రఘునాథరెడ్డి అభిభాషణ

మద్రాస్, ఆగస్టు 5: నిజమైన సోషలిస్టు సమాజం స్థాపించబడాలంటే అర్థికాభివృద్ధికి అవరోధంగా పరిణమించిన గుత్త వ్యాపార సంస్థలు అంతంకావాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం 17వ మహాసభలను నిన్న యిక్కడ ప్రారంభిస్తూ శ్రీ రెడ్డి వ్యాపార రంగం చేతుల్లోగల ఆర్థిక శక్తివల్లా, గుప్తధనంవల్లా సమాజంలోని ప్రతి అంశమూ అవినీతికి బలవుతున్నదని అన్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలుచేసినా, బ్యాంకుల జాతీయీకరణద్వారా సాధించిన దలచిన లక్ష్యాలు సాధించబడ లేదని, ఆయన అన్నారు. బ్యాంకుఉద్యోగుల సహకారాన్ని అర్థిస్తూ శ్రీ రెడ్డి దక్షిణ పక్ష ప్రతీప శక్తులతో పోరాడటానికి వామపక్షాలన్నీ ఏకంకావాలని అన్నారు.

జాతీయీకరణ లక్ష్యాల సాధనలో బ్యాంకు ఉద్యోగులు ప్రభుత్వంతో సహకరించటానికి సిద్ధంగా వున్నారని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సి. బారా అన్నారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం.కల్యాణ సుందరం సభికులకు స్వాగతం చెప్పగా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ప్రభాకర్ వందన సమర్పణ చేశారు. శ్రీ ఎన్. సంపత్ ప్రముఖుల సందేశాలు చదివారు. రష్యా కార్మిక సంఘాల కేంద్ర కమిటీ కార్యదర్శి శ్రీ వ్లాదిమిర్ లుకియనోవ్ మహాసభకు శుభాభినందనలు తెలియ జేశారు. అంతకు ముందు ఉద్యోగులు ఫస్ట్ లైన్ బీచ్ నుండి మహాసభ ప్రాంగణమైన పెరియార్ టిడలకు పెద్ద వూరేగింపుగా చేరుకున్నారు.

వినియోగ వస్తువుల ధరలు అన్నిదేశాలలోనూ పెరుగుదల

వాషింగ్టన్, ఆగస్టు 5: ప్రపంచమంతటా వినియోగ వస్తువుల ధరలు శీఘ్రగతిన పెరిగి పోతున్నవి. జూన్‌లో అంతకుముందు 12నెలల కాలంలోను ప్రపంచంలో అధికంగా పెరిగినవి. అంతర్జాతీయ ద్రవ్యనిధి నివేదిక చేసిన రెండు కాలాల పరిశీలనం వల్ల దీనికి తెలియవచ్చింది.

ఎనిమిదో పథకపు ప్రణాళిక ధరలు తొలి 12 నెలలలోను 11.5 శాతం పెరుగుతూ వుండగా తొలి త్రైమాసికంలో 8.3 శాతం, రెండవ త్రైమాసికంలో 8.2 శాతం, మూడవ త్రైమాసికంలో 8.1 శాతం చొప్పున ఆర్థికంలో 7.9. శాతం చొప్పుడల కనిపించింది.

ఇండోర్ లో కర్ఫ్యూ: బాష్పవాయుప్రయోగం: ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు

ఇండోర్, ఆగస్టు 5: కొన్ని రాళ్ళ విసురుడు సంఘటనలు జరిగి ఉద్రిక్తత పెరిగిన కారణంగా నగరంలో నిన్న సాయంత్రంనుంచి ఉదయందాకా కర్ఫ్యూ విధించడం జరిగింది.

నగరంలోవున్న వివిధాజ్ఞల నుల్లంఘించి వస్త్రపరిశ్రమ ప్రదర్శనలు జరిపిన కార్మికులను చెదరగొట్టడానికి అంతకుముందు పోలీసులు మూడుచోట్ల బాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ తలపెట్టిన ఆందోళన సందర్భంగా ఈ ప్రదర్శనలు జరిగాయి.

ఈ ఆందోళన సందర్భంగా 300 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులను పోలీసులు నిర్బంధించారు.

టోకు వ్యాపారపు టంగళ్ళు నేడు కొంతసేపు మూసివేయబడ్డాయి.

"ధరల పెరుగుదలకు, అరెస్టులు" జరిగినందుకు నిరసనగా 20 వేల మంది ఒక్స్‌టయిల్ కార్మికులు పనులు మానేశారు.

నిన్న సాయంకాలం ఇండోర్ పారిశ్రామిక ప్రాంతంలో అమలు జరిపిన కర్ఫ్యూను రేపు ఉదయం 6 గంటల వరకూ పొడిగించారు. జాగ్రత్త చర్యగా ఈ పొడిగింపు జరిగింది.

ప్రజలు నిత్యావసరాలు కొనుక్కునేందుకు గాను నేటి ఉదయం రెండు గంటల సేపు ఈ కర్ఫ్యూ తొలగించబడింది.

నిన్న సాయంత్రం నుండి ఎటువంటి సంఘటనా జరుగలేదు.

బొంబాయిలో ధరల తగ్గింపు

సోమవారం నుంచి బొంబాయిలోని హోటళ్లు రెస్టారెంటులలో తినుబండారాల ధరలను 12.5 శాతం తగ్గించడానికి నిశ్చయించబడింది.

ధరలను తగ్గించేందుకు ప్రభుత్వము, వ్యాపార వర్గాలవారు చేసిన కృషిఫలితంగా ఇది సాధ్యమైంది.

ఆగస్టు 3 న ఉన్న ధరలపై ఈ తగ్గింపు అమలు జరుగుతుంది. ఈ తగ్గింపు ధరలు మూడునెలలపాటు అమలులో ఉంటాయి. ధరల తగ్గింపుకు ఏర్పాటైన ఆరు బృందాలలో ఒక బృందంవారు జరిపిన చర్చలలో ఈ నిర్ణయం జరిగింది.

మరో బృందంవారు కూరలు, మాంసం, చేపలు, కోడిగ్రుడ్లు నగరంలో అమ్మవలసిన ధరలను నిర్ణయించారు. ఆ ధరలిలా ఉన్నాయి: బంగాళాదుంపలు పౌండు రు. 1, ఉల్లిగడ్డలు 85 పైసలు, టొమాటోలు రు. 1—50 నుంచి రు. 2 (పరిశీలన) మాంసం రు. 7, చేపలు రు. 4, (పౌండు కిలో ధరలే) కోడిగ్రుడ్లు డజను రు. 4—20 నుంచి రు. 4—44 అరటి పళ్ళు డజను రు. 1—50.

కొత్త ధరలు సరిగా అమలు జరిగేటట్లు చూచేందుకు నిఘా సంఘాలు ఏర్పాటైనాయి.

ఒక్కొక్క నిఘా సంఘానికి ఒక్కొక్క మంత్రి అధ్యక్షుడుగా ఉంటారు. పారిశ్రామిక కుటుంబాలకు చిల్లరవ్యాపారులు, రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశం ఈ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి ఈ సమావేశాన్ని ఆగస్టు 7 నుంచి "నిరసనవారం" జరిపి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రదర్శనలు, బహిరంగ సమావేశాలు జరపాలని కూడా వారు నిశ్చయించారు.

సెప్టెంబరు 1 వ కొన్ని వేలమందితో "రాజభవన్ యాత్ర" ఏర్పాటు చేయబడుతుందని ప్రతిపక్ష సంఘాల కన్వీనరు శ్రీ ఆర్. విశ్వంభరన్ నిన్న నిక్కడ పేర్కొన్నారు.

తమిళనాడులో

నిన్న నాగర్‌కోయిల్‌లో కలెక్టరు కార్యాలయంనుండి పికెటింగు జరిపినందుకు గాను అలన్‌విలై పంచాయతి అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్‌తో సహా 10 మంది సంస్థా కాంగ్రెస్ వాలంటీర్లు నిన్న అరెస్టయినారు. కన్యాకుమారిజిల్లాలో ఆహారం కోసం ఆందోళన ప్రారంభమై నిన్నటికి 15 రోజులైంది.

గ్రామ, తాలూకా కార్యాలయాలవద్ద పికెటింగు జరిపినందుకు 11 మంది మార్క్సిస్టు, వాలంటీర్లు కూడా అరెస్టయినారు.

వ్యవసాయదారులపై కక్ష తీర్చుకునే పద్ధతిని విడనాడి అరెస్టయిన వ్యవసాయదార్లను విడుదల చేయవలసిందిగా తమిళనాడు జనసంఘం కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో రైతు లెదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించవలసిందిగా కోరడమే నేరంగా పరిగణించి వారిని అరెస్టుచేసి 10 రోజులపాటు నిర్బంధించినందుకు ప్రభుత్వాన్ని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు.

వారి కోర్కెలను సానుభూతితో పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యం మద్దతు ధర రు. 80 గా ఉండాలని శ్రీ ఆర్స్

మేలురకం ధాన్యం మద్దతు ధర క్వింటాలుకు రు. 80 గా ఉండాలని ఢిల్లీలో జరుగనున్న ఆహార మంత్రుల సమావేశంలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు కోరగలరు. బెంగుళూరులో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్త సమావేశంలో ముఖ్యమంత్రి ఈ విషయం తెలియ చేశారు. ప్రస్తుత సేకరణ ధర రు. 53 గా ఉంది.

ఆగస్టు 2 న కేరళ బంద్ ఏర్పాటు చేసిన అయిదు ప్రతిపక్షాలు నిన్న సమావేశమై, రాష్ట్రంలోని తీవ్ర ఆహార పరిస్థితిని చర్చించేందుకు శాసన సభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయమని కోరాలని నిశ్చయించుకున్నారు. ఆ సందర్భంగా కేరళ బంద్ సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులు, లాఠీచార్జీపై కూడా చర్చించాలని కోరదలిచారు.

కర్నూలుజిల్లాలో ఆహార పరిస్థితి

—జిల్లా కలెక్టరు వివరణ

కర్నూలు, ఆగస్టు 5: కర్నూలు జిల్లా ప్రజల అవసరాలకు తగినంతగా ఆహార ధాన్యాలు వస్తున్నాయి. కొరవ లేదని జిల్లాకలెక్టరు శ్రీ టి. యస్. ఆర్. ఆంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు.

మార్కెట్లకు 2,7000 మందికి సరిపడా కార్డులు వున్నాయని, వీరికి సహకార సంఘాల ద్వారా గోధుమనూనెలు పంపిణీ జరుగుతున్నదని శ్రీ రావు తెలియ జేశారు.

ఆగస్టు నెలకు 900 టన్నుల బియ్యం, 600 టన్నుల జొన్న, 380 టన్నుల చక్కెర, 200 టన్నుల గోధుమ, 1050 బస్తాల అట్టా, 900 బస్తాల రవ్వ, 2200 బస్తాల మైదా కేటాయించబడినదని ఆయన పేర్కొన్నారు.

కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు, డోన్ తాలూకాలలో తప్ప మిగిలిన ప్రదేశాలలో వర్షాలు బాగానే కురిసినట్లు ఆయన చెప్పారు. ఎక్కువ ప్రదేశాల్లో ముంగారి పంట నాట్లు జరుగుతున్నాయని అధిక దిగుబడి వంగడాలు సాగుదార్లకు వ్యవసాయశాఖ ఇచ్చిన పర్మిట్ల ఆధారంగా ఎరువుల పంపకం జరుగుతున్నదని శ్రీ రావు చెప్పారు.

5 లక్షల విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కేంద్రం రూపొందించిన పథకం క్రింద 160 మంది బి. యి.డి.లకు, 53 మంది సెకండరీ గ్రేడు టీచర్లకు జిల్లాలో వివిధ ఉద్యోగాల్లో ఉపాధి కల్పించినట్లు ఆయన తెలియ జేశారు. స్వ. వి.

దుగ్గిరాలలో ఎనిమిది వాగన్ల లూటీ

విజయవాడ, ఆగస్టు 5: దాదాపు 500 మంది దుండగులు, యిక్కడికి సుమారు 22 కిలోమీటర్ల దూరంలో వున్న దుగ్గిరాలవద్ద నిన్న ఎనిమిది వాగన్లను లూటీ చేసినట్లు నేడిక్కడ అధికారులిట్లా ప్రకటించబడింది.

మరో అయిదు వాగన్ల పీళ్ళు తీసివేసినట్లు కనిపించింది కాని, వాటిలోని సరుకు ఉన్నపాళంగా ఉంది.

ఈ సమాచారం అందిన వెంటనే గుంటూరు పోలీసు సూపరింటెండెంటు అక్కడికి ఉరుకున వెళ్లి, 50 మందిని అరెస్టు చేశారు.

లూటీచేయబడినవాగన్లలో రాక్‌ఫాస్ఫేట్ల గోధుమనూక, ఉలవలు, కొబ్బరి తాట్లు, యితర వస్తువులు వున్నట్లు చెప్పబడుతున్నది.

భూ సంస్కరణలు: త్వరగా అమలు చేయాలని దీక్షిత్

న్యూఢిల్లీ, ఆగస్టు 5: భూసంస్కరణలను త్వరితగతిని అమలు జరుపాలనీ, దీనికి దేశాభివృద్ధికీ సంబంధం వుందనీ దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఉత్తర ప్రాంతీయ మండలి సమావేశాలను నిన్న యిక్కడ ప్రారంభిస్తూ అన్నారు.

ఉత్తరప్రాంతం రాష్ట్రాల సమస్యలను గురించి ప్రస్తావించి శ్రీ దీక్షిత్ జమ్మూకు రైలుమార్గం నిర్మించబడటంవల్ల ఆ ప్రాంతానికి ఎలాంటి లాభాలు సంపాదించగలవని, అంతేకాక లక్కడీ అనేక సంపద వినియోగంలోకి తీసుకొనివచ్చే అవకాశాలు ఏర్పడగలవనీ అన్నారు.

అపోలోతో వ్యోమగాములు తిరిగి రాగల అవకాశం

కేప్ కెనెడీ, ఆగస్టు 5 : ముగ్గురు అమెరికన్ స్కైలాబ్ వ్యోమగాములు తమ అపోలో వ్యోమనౌకతో భూమికి తిరిగి రాగలరు.

అందన సమస్యలు మోలంగా అపోలోలో తిరిగి రాక మరి ఎబ్బంది కలిగించే పక్షంలో, వారికి సహాయంగా వుండేందుకు విడిగా ఒక ఉపగ్రహ అపోలో ప్రయోగంకోసం ఇంజనీర్లు తంటాలు పడుతున్నారు. ఇందుకు 10 కోట్ల డాలర్లు ఖర్చవుతుంది. సెప్టెంబరు 10 న ఇది ప్రయోగించబడవచ్చునని అధికారులు చెప్పారు.

హీలియం వాయువుకై అన్వేషణకు సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: భారతదేశపు అణుశక్తి అంతరిక్ష కార్యక్రమాలకు అత్యంత అవసరమైన 'హీలియం' అనే అతి విలువైన యింధన వాయువు కొరకు వెంటనే తీవ్రమైన అన్వేషణలను ప్రారంభించాలని శాస్త్ర సాంకేతిక విషయాలకు సంబంధించిన జాతీయ సంఘపు కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

మనదేశంలో ప్రస్తుతం హీలియం రవ్వంత కూడ ఉత్పత్తి కావటంలేదు. హీలియం మార్కెట్‌లో గుత్త ఆధిపత్యం గల అమెరికానుండి మనం దీన్ని దిగుమతి చేసుకొంటున్నాం. అయితే అమెరికన్ అంతరిక్ష కార్యక్రమం ఏనాటి కానాడు పెరిగిపోతున్నందున ఆ దేశం హీలియం ఎగుమతి చేయలేని పరిస్థితి త్వరలో ఏర్పడవచ్

కార్మిక సహాయక యూనిట్

మద్రాసు — 600026.

ఈ క్రింద కనబరచిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. **ఎగిక్యూటివ్ ప్రెయిసీస్:—** అర్హత్సు కామర్సు స్నైన్సు ఆటోమొబైల్ యింజనీరింగ్ నందు డిగ్రీ. (స్టయిఫండ్: నెలకు రు.250 నుండి రు. 400.)
2. **మూవరి సైజర్ ప్రెయిసీస్:—** అండర్ గ్రాడ్యుయేట్లు / ఆటోమొబైల్ యింజనీరింగునందు డిప్లమా హోల్డర్లు. (స్టయిఫండ్ నెలకు రు. 160 నుండి రు. 300).
3. **అప్రెంటిసులు:—** IX తరగతి పైన/మ. టి. మ. (వెల్డర్/మోటార్ మెకానిక్) (స్టయిఫండ్ రు. 100 నుండి రు. 200.)

వయస్సు:— అన్ని ఉద్యోగములకు 30 యేండ్లకులోపు. కాపిటల్ ఫ్రేట్రేషన్ మరియు మేనేజిమెంటునందు కార్మికులు పాల్గొనుటయందు ఆశక్తిగలవారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజియందు రిజిస్ట్రై యున్న అభ్యర్థులు కూడ దరఖాస్తు చెయవచ్చును. అట్టి వారు తమ రిజిస్టరు నెంబర్లను తెలుపవలెను. నిర్ణీత దరఖాస్తు ఫారం మరియు "గైడ్ టు అప్లికెంట్స్" కొరకు 90 పైసలు పోస్టల్ స్టాంపు అంటించిన పెద్ద కవరు పంపి, పొందవచ్చును. **డైరెక్టర్, డెవలప్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్, కార్మిక సహాయక యూనిట్, 179,** భారతియార్ వీధి, మద్రాసు—26 వారికి వ్రాయవలెను.

ఆంధ్రా యూనివర్సిటీ

ప్రకటన

1973 సెప్టెంబరులో నిర్వహించవలసియున్న ఈ క్రింది పేర్కొన్న పరీక్షలు వాని కితుతూ తెలిసిన తేదీలలో ప్రారంభము కాగలవు. ఈ పరీక్షలకు హాజరగుటకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారు యున్నుకొన్నటువంటి పరీక్షా కేంద్రమునకు సదరు పరీక్ష ప్రారంభమునకు ఇదులోపలు ముందుగావెళ్లి, ఆ పరీక్షా కేంద్రము చీఫ్ సూపరింటెండెంటుకు తగిన గుర్తింపు పత్రములు చూపి, తమ హాల్‌టిక్కెట్లను, టైమ్‌టేబుల్ కాపీలను స్వయంగా పొందవలెను.

టైమ్‌టేబుల్ కాపీల కొరకు రిజిస్ట్రారు వారి ఆహ్వానమువచ్చిన ఎట్టి అభ్యర్థనలను పరిశీలించరు. కాని ఆంధ్రప్రదేశ్‌కు వెలుపలనున్న అభ్యర్థులు మాత్రం ఆయా పరీక్షల ప్రారంభమునకు 15 రోజులలోపుగా, స్వంతచిరునామా, వ్రాసి స్టాంపులుఅంటించిన కవరును పంపి యూనివర్సిటీ ఆఫీసునుండి టైమ్‌టేబుల్ కాపీలను పొందవచ్చును.

నాన్ సెమిస్టార్ ఎగ్జామినేషన్స్

ఎం. ఏ. (అన్ని బ్రాంచీలు) — ఎం.కామ్ ప్రీవియస్.	3—9—1973
ఎం.ఏ. (అన్ని బ్రాంచీలు) — ఎం.కామ్ ఫైనల్	19—9—1973
ఎం. బి. ఏ.	19—9—1973
పోస్ట్ గ్రాడ్యుయేటు డిప్లొమా యిన్ కో ఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్.	19—9—1973
	19—9—1973
జ్యూనియర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్.	19—9—1973

ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకుల వారి కార్యాలయము,

పంచల్‌గుడా, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు—36,

ప్రకటన

ది 31—3—1974 న తేదీతో అరతమగు కాలముకొరకు, రబ్బరు స్టాంపులు మరియు డేటర్లు సరఫరా చేయునట్టివారితో యివ్వబూనిన పత్రములు (Tenders) క్రమముగా ముద్రవేసి, ముద్రణ మరియు వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకుల వారి (ముద్రణాలయశాఖ) పంచల్‌గూడా, ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు వారి పేరిట 16—8—1973 న తేదీకి ముందుగాగాని లేదా అదే తేదీన 3 గం. ల మధ్యాహ్నంవరకు అందునట్లు కోరబడుచున్నవి. అది తేది 16—8—1973 నాటి మధ్యాహ్నం నాలుగు గంటలకు విప్పబడును.

ఈ క్రింది నాటికి సరాసరి (Average) ఒక రేటు తెలుపవలయును:—

(ఏ) ఎన్నెగ్జరు సహితము రివాల్వింగు డేటరు.
(బి) రెండు భాషలలో (డిగ్లాటు) రివాల్వింగు డేటరు.
(సి) ఒక వంక్తి శీర్షస్టాంపు.
(డి) హెచ్చించిన ప్రతి ఒక్క వంక్తి.
(ఇ) రెండు భాషలలో (డిగ్లాటు).
(ఎఫ్) సామాన్య ఒక వంక్తిగల రబ్బరు స్టాంపు.
(జి) హెచ్చించిన ప్రతి ఒక్క వంక్తి.
(హెచ్) హోండిల్ మరియు పేటులేని రబ్బరు పేసులు.
(ఐ) రబ్బరు స్టాంపు లన్నియు సరియైన సైజులగల చెట్టులలోనే తయారుచేయవలయును. ఒకవేళ తయారుచేసిన రబ్బరుస్టాంపులు ముద్రణాలయాధికారిగారికి నచ్చనియెడల అవి నాశను చేయబడును. వాటి స్థానములో సరియైన చెట్టు సైజులు గల రబ్బరు స్టాంపులను తయారుచేసి పంపవలయును.

2. ఇవ్వబూనిన పత్రములను (Tenders) ఏ కారణం తెలుపకుండా స్వీకరించుటకుగాని లేదా నిరాకరించుటకుగాని ప్రత్యేక అధికారము, ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకులకు మాత్రమే గలదు.
3. కుమసులేని డేటర్లు లేదా రబ్బరు స్టాంపులు అంగీకరించబడవు.
4. ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకులవారి అవసరము అని తలచినచో సరుకుల పుత్తరువులను ఒకటికన్న ఎక్కువ సరఫరా దారులకు అనుమతింపబడిన రేట్లతో విభజించబడును.
5. సంచకరముగా రు. 100 రొకము (Earnest Money Deposit) హైద్రాబాదు స్టేటు బ్యాంకు లేదా డిస్ట్రిక్టు ట్రెజరరీలో— "(Miss)-s-Deposit and Advances (Minor Head) Part II Deposits-Department -Judicial Deposit, Civil Deposit, Revenue Deposit-Earnest Money Deposit" — పద్దుక్రింద ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము, హైద్రాబాదు, ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకుల వారి పేరిట చెల్లింపబడవలయును.
6. గెలుపొందిన ప్రతి యివ్వబడిన టెండరరు లేక టెండరర్లు రు. 500 రొకము —సురక్షితమైన రొకము (Surity Deposit) హైద్రాబాదు స్టేటు బ్యాంకు లేదా డిస్ట్రిక్టు ట్రెజరరీలో (M.H.)-s-Deposit and Advances (Minor Head) Part II-Not bearing Interest (c) Other Deposits-Departmental Judicial Deposit-Civil Deposit, Security Deposit"—నందు క్రింద వచ్చును.

స్టాంపులు మరియు డేటరు సరఫరా గురించి ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము, హైద్రాబాదు, ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకుల వారిపేరిట చెల్లింపబడవలయును. ఇది టెండరు అనుమతింపబడి ఈయబూనిన గడువు పరిమితి ముగియునంతవరకు వెనకి తిరిగి యివ్వబడదు.

7. నిర్ణీత గడువు ముగిసిన అదుపరి ప్రతిరోజుకైనను దినమునకు రు. 5 చొప్పునదోష పరిహారముగా వసూలు చేయబడును.
8. నూచింపబడిన నియమనుములను పూర్తిగా గాని లేక కొంత అసాధారణముగా అలస్యము చేసిన (Delay విషయములందు అర్హతను అట్టి వారివద్దనుండి తీసికొని ఇతర చోట్ల చేయించుదురు. దీని వలన్నరూపములో ఎక్కువ ఖర్చు అయిన యెడల అది అపరాధమునివద్దనుండి సైతమూరించిన దోషపరిహారముతోసహా (with penalty) Tender వ్యవహార పత్రదారుని వద్ద నుండి వసూలు చేయబడును.
9. రబ్బరుస్టాంపులు దీర్ఘకాలముండునట్లు నాణ్యమైన వస్తువులతో చేయించబడినవై వుండవలెను. వాడిన వస్తువులలో దోషమున్నట్లు కనుగొనినచో వాటిని తీసికొనుటకు నిరాకరించవలదును. ఒకవేళ వాటి స్థానమున నాణ్యమైన వస్తువులతో చేసిన రబ్బరు స్టాంపులు తిరిగి సరఫరా చేయమని కోరబడును. లేదా ఇతర యేర్పాట్లు చేసి వాని మొత్తమైన సామగ్రి అమర్చియివ్వబడిన టెండరుదారు లేదా టెండరర్లముక్కు ఖర్చుతో పొందబడును.

(హబీ-బుర్-రహిమాన్)

నవోయ సంచాలకుడు.

ప్రభుత్వ ముద్రణ, వ్రాతసామగ్రి మరియు కొనుగోలు సంచాలకుల వారి తరపున

ఆంధ్రప్రదేశ్, హైద్రాబాదు—36.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

30 వ సర్గ

అహం త్వతితనుశ్చైవ
వానరశ్చ విశేషతః
వాచం చోదాహరిష్యామి
మానుషీ మిహ సంస్కృతామ్ 17

నేనిప్పుడు చాలా సూక్ష్మరూపంలోఉన్నాను. పైగా వానరుడను. ఈమెతో ఏ భాష మాటాడాలి?.... మనుష్యులకు సాధ్యమైన సంస్కార పటిష్ఠమైన సంస్కృతభాషలో మాటాడితే ?

యది వాచం ప్రదాస్యామి
ద్విజాతిరివ సంస్కృతాం
రావణం మన్యమానా మాం
సీతా భీతా భవిష్యతి 18

ఒకవేళ సంస్కృత భాషలో మాటాడానను కుందాము. ఆ భాష నిర్దుష్టంగా స్పష్టంగా మాటాడేవారు బ్రాహ్మణులు. అలా నేను సంస్కృతంలో మాటాడితే ఈమె నన్ను 'రావణుడే యిలా మాటాడుతున్నాడు కోతి రూపములో' — అని అనుమానించి భయపడుతుంది.

వానరస్య విశేషేణ
కథ స్యాదభిభాషణమ్.

నిజమే! కోతి మాటాడడం... పైగా సంస్కృతంలో ఎవరికైనా అనుమానం కలుగుతుంది. మరి ఏమి చెయ్యాలి? తోచకుండావున్నాది

అవశ్యమేవ వక్తవ్యం
మానుషం వాక్య మర్థవత్
మయా సాంత్వయితుం శక్యా
నాన్యథేయ మనిందితా 19

ఏమైనా సరే నేనేదోవిధంగా మాటాడవలసిందే... మధురంగామృదువుగాఅర్థవంతంగా మా నవభాషలో మాటాడడం యుక్తమని, తోచుతూంది. ఆవిధంగా యీమెను వోదార్చాలి. బోధించాలి. ఇంకో విధంగా యీమెను తేర్చడం సాధ్యం కాదు.

సేయ మాలోక్య మే రూపం
జానకీ భాషితం తథా
రక్షోభిః త్రాసితా పూర్వం
భూయః త్రాస ముపైష్యతి 20

ఈ చెట్టుమీద ఉండి మాటాడడమా? దానివల్ల ప్రయోజనం నహి. క్రిందికి దిగి, ఎదుట నిల్చి మాటాడాలి. అప్పుడీతల్లి 'ఇదేమిటి! కోతిరూపు: మానవభాషణం! ఇదేదో రావణుని మాయ'— అని బెదిరిపోతుంది... అసలే రాక్షసమాయకి లోబడియుక్కడకి వచ్చింది. ఈ పరిస్థితిలో యింకా భయపడడం ఆశ్చర్యం లేదు.

తతో జాత పరిత్రాసా
శబ్దం కుర్యా న్మనస్వినీ
జానానా మాం విశాలాక్షీ
రావణం కామరూపిణమ్ 21

కోతిరూపులో రావణుడే యిలా వచ్చి ఏవో వోదార్పుమాట లాడుతున్నాడనీ, మళ్లీ ఏ ఆపద తలపెట్టాడో అని మాతల్లి అనుమానించి భయపడుతుంది. ఆ భయంతో గట్టిగా కేక వెయ్యవచ్చు. (రావణుడు కామరూపి. ఏ రూపం కావాలంటే అది ధరించగలడు. ఆనాడు సన్యాసి రూపంతో వచ్చికదా తనకింత ఆపద తెచ్చిపెట్టాడు. అప్పుడుఈవో వోదార్పుమాట లాడి నమ్మించి తన పాపవునిఅయినా చెయ్యవచ్చని, మరి ఏ రూపంతో వచ్చాడని, ఆమె అనుమానించడానికి 'కామరూపిణం' అని ప్రయోగించడంలో అంతర్యం)

(వశేషం.

దినఫలం

6—8—1973 సోమవారం

శక వం 1895 శ్రావణ మాసం 15

మేషం:— ముఖ్యమైన పనులు యీ దినం పూర్తిచేయడం మంచిది. దాపరిసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి.

వృషభం:— ఈ దినం మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మిథునం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో విశేష లాభాలున్నాయి.

కర్కాటకం:— మీమంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందికి కలిగిస్తుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వవహారాలు సామాన్యంగా ఉంటాయి.

సింహం:— వ్యాపార విస్తరణప్రయత్నాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

కన్య:— సమయానికి యిదో ఒక విధంగా డబ్బు చేతికిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో శ్రద్ధాళి లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

తుల:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విలాసవస్తువులు కొంటారు.

వృశ్చికం:— అదివస్తుందం జరుగరాదని అర్థికంగా ఇబ్బందిపడుతుంది. సోమరితనముతో కూడిన వ్యవహారాల్లో నష్టం లాగలదు. ఉద్యోగంలో ప్రయాణ కలుగుతుంది.

ధనుస్సు:— మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి శుభ్ర ఎంతోషాలు లభిస్తాయి.

మకరం:— వృత్తిలో ప్రయోజనకరంగా సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంతో గౌరవ ప్రాప్తులు బాగుంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

కుంభం:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుంటుంది. మీకు విశ్రాంతిని యిచ్చుకోవాలి.

మీనం:— మీ వ్యవహారాల్లో పరిష్కారమవుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి శుభ్ర ఎంతోషాలు లభిస్తాయి.

మకరం:— వృత్తిలో ప్రయోజనకరంగా సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో ఆదాయం కలుగుతుంది.

—మహేష్

కరణాలు, రెవెన్యూ అధికారులకు శిక్షణ తరగతులు

కర్నూలు, ఆగస్టు 4: వ్యవసాయానికి సంబంధించిన లెక్కలు తయారు చేయడం, పంటల సర్వే, వ్యవసాయానికి సంబంధించిన అంకెలను సకాలంలో తెలియజేయడం మొదలైన విషయాలపై యిక్కడ తాలూకా స్థాయిలో కరణాలు, రెవెన్యూ అధికారులకు శిక్షణ తరగతులను డి. ఎస్. శ్రీ. శ్రీ అన్నేశ్వర శర్మ నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక గణాంకముల శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ వి. రామారావు ఈ సందర్భంగా జరిగిన కర్నూలు తాలూకా కరణాల సమావేశంలో మాట్లాడుతూ, ప్రణాళికా రచన దృష్ట్యా వ్యవసాయ సంబంధమైన వివరాల ప్రాముఖ్యతను, యీ వివరాలను అందజేయడములో గ్రామ కరణాలు నిర్వహించే కీలక పాత్రను వివరించారు. ఆర్. డి. వో. శ్రీ వెంకట శేషయ్య కూడా ప్రసంగించారు. (స్వ.వి.)

పొద్దుటూరు సమితి ఉపాధ్యాయులచే 'స్థిర సంకల్ప దినం'

ప్రొద్దుటూరు, ఆగస్టు 5: స్థానిక పట్టణ, సమితి ఉపాధ్యాయులు ఇటవల తమ కోర్కెల సాధనకు 'స్థిరసంకల్పదినం' జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ సమితి టీచర్లు యూనియన్ కార్యదర్శి శ్రీ ఎస్. పి. రాశం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సమాఖ్య తీసుకున్న కార్యక్రమం గురించి వివరించారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. సీతారెడ్డి గూడా ప్రసంగించారు.

గంటల పంచాంగం

సమాప్తి సం. శ్రావణ శుద్ధ అష్టమి **1973** ఆగస్టు 6 సోమవారం శుద్ధ అష్టమి సా. 4—49, విశాఖ (పూర్తి), వర్జ్యం సా. 10—27 ల 12—12 కు. **1973** ఆగస్టు 7 మంగళవారం శుద్ధ నవమి సా 6—56, విశాఖ ఉ 6—44, వర్జ్యం సా. 11—13 ల 1—01 కు.

కలు, సారా వేలంపాటల బహిష్కరణకు తంబాకర్ నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 4: ఆబ్కారీ చట్టం, వేలం పాట సంబంధనలలో ప్రభుత్వం చేసిన మార్పులకు నిరసనగా త్వరలో జరుగబోయే కల్లు, సారా పాటలను బహిష్కరించాలని ఆంధ్ర ఆబ్కారీ కాంట్రాక్టర్లు గీత పనివారు నిర్ణయించారు. నిన్న జక్కడ జరిగిన వీరి సంఘ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకొనబడింది.

లీటరు సారా ధర రు. 3 లకు తగ్గించాలని, కనీస గ్యారంటీ కోటాను శీఘ్రకాలంలో తమ వేలునుబట్టి తీసుకొని అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 73—74 సం. కి గూడా ప్రస్తుత గ్యారంటీ కోటానే కొనసాగించాలని గూడా వారు ఈ సమావేశంలో కోరారు.

ప్రభుత్వం ఇటీవల ఎక్సయిజు చట్టంలో చేసిన మార్పు ప్రకారం వేలం తేదికి ఒక రోజు ముందుగా పాటదారులు ఒక నెలకు అద్దెను డిపాజిట్టు చేయాలి. తహసీల్దారులచే ధృవీకరించబడిన తమ ఆస్తి సర్టిఫికెట్లను గూడా చూపెట్టాలి. పైన చెప్పిన ఒక నెల అద్దెగాక, పాట తర్వాత 15 రోజుల కాలంలో మూడు నెలల అద్దె మొత్తాన్ని కట్టాలనికూడా ఆదేశించబడింది. ఇదివరలో ప్రభుత్వం బ్యాంకు హామీకి అంగీకరించింది.

చిత్తూరులో 1068 బస్తాల ఆహారధాన్యాల స్వాధీనం

చిత్తూరు, ఆగస్టు 4: ఇక్కడ గత మంగళవారంనాడు యిద్దరు వ్యాపారుల నుండి 1068 బస్తాల బియ్యం, సజ్జలు తదితర ఆహారధాన్యాలను ఆర్. డి. వో. శ్రీ కే. జి. దస్తగిరి స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఆహారధాన్యాలు లెక్క చూపకుండా నిల్వ వుంచినట్టనని తెలిసింది. వీటిని స్వాధీనం చేసుకోవడంలో పౌరసరఫరాల తహసిల్దారు శ్రీ ఎం. హుస్సేన్, పుత్తూరు తహసిల్దారు శ్రీరాములు, చిత్తూరు డి.డి.వో. శ్రీ కృష్ణమూర్తి, బంగారుపాలెం తహసిల్దారు శ్రీ రుద్రమూర్తి, చిత్తూరు తహసిల్దారు శ్రీ ఎ. డి. వి. రెడ్డి ఆర్. డి. వో.కు సహాయపడ్డారు.

స్వాధీనం చేసుకున్న ఆహారధాన్యాలను, డి. ఆర్. వో. శ్రీ అర్జునరావు ఉత్తర్వు మేరకు, జనతా బజారులో కంట్రోలు ధరలకు ప్రజలకు అమ్మారు. (స్వ.వి.)

కరణాలు, రెవెన్యూ అధికారులకు శిక్షణ తరగతులు

కర్నూలు, ఆగస్టు 4: వ్యవసాయానికి సంబంధించిన లెక్కలు తయారు చేయడం, పంటల సర్వే, వ్యవసాయానికి సంబంధించిన అంకెలను సకాలంలో తెలియజేయడం మొదలైన విషయాలపై యిక్కడ తాలూకా స్థాయిలో కరణాలు, రెవెన్యూ అధికారులకు శిక్షణ తరగతులను డి. ఎస్. శ్రీ. శ్రీ అన్నేశ్వర శర్మ నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక గణాంకముల శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ వి. రామారావు ఈ సందర్భంగా జరిగిన కర్నూలు తాలూకా కరణాల సమావేశంలో మాట్లాడుతూ, ప్రణాళికా రచన దృష్ట్యా వ్యవసాయ సంబంధమైన వివరాల ప్రాముఖ్యతను, యీ వివరాలను అందజేయడములో గ్రామ కరణాలు నిర్వహించే కీలక పాత్రను వివరించారు. ఆర్. డి. వో. శ్రీ వెంకట శేషయ్య కూడా ప్రసంగించారు. (స్వ.వి.)

రేపనింగ్ ప్రవేశపెట్టాలని షాపు గుమాస్తాల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5: రాజధాని నగరం మొదలు తాలూకా కేంద్రాలవరకు కనిపిస్తున్న ప్రస్తుత ధరల యిబ్బందిని ఆహార ధాన్యాల కొరతను తట్టుకోటానికి చట్టబద్ధమైన రేషనింగు వెంటనే ప్రవేశపెట్టాలని ఆంధ్ర కొట్ల గుమాస్తాల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్, కార్యదర్శి శ్రీ ఇ. భద్రయ్య, గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌కి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఇప్పుడున్న కేంద్ర గ్రాట్యుటీ చట్టం ప్రకారం అయిదేళ్లు పనిచేసివుంటేగాని పనివానికి లాభం రాదనీ, రాష్ట్ర చట్టం ఆరుమాసాలువుంటే లాభిస్తుందనీ, అందువల్ల పనివారికి ఉపయోగించేటట్లు కేంద్ర చట్టాన్ని సవరించాలనీ వారు కోరారు. కిలో రూపాయి చొప్పున బియ్యం యిప్పించాలని విజ్ఞప్తి చేశారు. దుకాణాల ఉద్యోగుల చట్టం అమలుకు పెట్టు సిబ్బందిని వేయాలని సూచించారు. కనీస వేతనాలు గూడా జీవన ప్రమాణ స్థాయినిబట్టి పెంచాలని కోరారు.

వివాదాలు ఏర్పడినప్పుడు సిటీ లేబరు బోర్డు, పనివారి జీతాలు నిర్ణయించే అధికారం కలిగివుండాలన్నారు. సంచార వ్యాయస్థానాలు ఏర్పాటు చేసి చట్టాన్ని ఉల్లంఘించినవారిపై చర్య తీసుకోవాలని కోరారు.

లఘుపరిశ్రమలు గూర్చిన వివరాలు అభివృద్ధికమిషనర్ సూచనకు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: దేశంలోని లఘుపరిశ్రమలకు సంబంధించిన వివరాలను సేకరించుటకు లఘుపరిశ్రమల అభివృద్ధి కమిషనర్ చేసిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించిందని తెలుస్తోంది.

లఘుపరిశ్రమలపై లెఖ్ఖలను సేకరించటంతోపాటు ఈ కార్యక్రమం క్రింద ముడిపదార్థాలకు సంబంధించిన వివరాలు, అవి ఎక్కడ లభ్యమయ్యేది మొదలైన వివరాలను కూడా సేకరిస్తారు.

ఈ కార్యక్రమానికి రు 3 కోట్లు కేటాయించటానికి కూడా కేంద్రం అంగీకరించింది. ఈ పథకం ద్వారా వెంటనే అయిదువేల మంది నిరుద్యోగ పట్టభద్రులకు ఉద్యోగము దొరుకుతుంది.

సిబ్బందిని తీసుకోవటంతో సహా అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ పని రాష్ట్రాల ద్వారా కేంద్రం పర్యవేక్షణక్రింద జరుగుతుంది.

యువ కవిసమ్మేళనం

అనంతపురం, ఆగస్టు 4: రాయల కళాగోష్ఠివారు యిటవల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డా. గుంటువల్లి రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన యువకవి సమ్మేళనం జరిపారు. శ్రీయుతులు పి. ఎల్. శ్రీనివాసులు రెడ్డి, ఎస్. ఎం. జవరుల్లా, వసువులేటి, దత్తాత్రేయ— పద్మా పెద్దన్న— కె. ఈశ్వరప్ప శ్రీరాములు—శ్రీనివాసబాబు, సూర్యనారాయణ రెడ్డి తదితరులు తమ కవితల్ని చదివారు. శ్రీ ఎ. గోపీనాథ్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

5-వ ప్రణాళికలో మరో 2 లక్షల చిన్న తరహా కర్మాగారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అయిదవప్రణాళిక కాలంలో చిన్నపరిశ్రమల రంగంలో అదనంగా రెండులక్షల యూనిట్లు ఏర్పాటు చేయబడగలవు. కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ తయారుచేసిన అభివృద్ధిపథకం క్రింద యివి ఏర్పాటవుతాయి. ప్రస్తుతం ఈ పథకం ప్రణాళికాసంఘం పరిశీలనలో ఉన్నది.

లఘుపరిశ్రమల అభివృద్ధి కమిషనరు శ్రీ కె. ఎల్. మంజప్ప నిన్న ఈ విషయం వెల్లడించారు. ఈ పథకంద్వారా 35 వేల చిన్నతరహా యూనిట్లను నిరుద్యోగ ఇంజనీర్లు నెలకొల్పుతారు. గ్రామీణ ప్రాంతాలలో 65 వేల యూనిట్లు ఏర్పాటవుతాయి.

ఈ రెండు లక్షల యూనిట్లలోను దాదాపు 20 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయని ఆయన చెప్పారు.

ఇంజను సిబ్బంది "అజ్ఞాతవాసం"

సమస్తిపూర్, ఆగస్టు 4: ఈశాన్య రైల్వేలోని సమస్తిపూర్ డివిజనులో మొత్తం 400 మంది లోకో స్టాఫ్‌లోను 90 శాతం అనారోగ్యం పాలుతో గ్రెరుపోజరవడమే గాక అజ్ఞాతంలోకి కూడా వెళ్లినట్లు విన్న సాయింత్రం ఇక్కడి డివిజనల్ కార్యస్థానం వద్ద తెలిసింది.

వారి ఆచూకీ తియాలని రైల్వే మరియు పోర అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదు గురు సమ్మె నాయకులపై అరెస్టువారంట్లు జారీ చేయబడినవి. వారు పరారీలో ఉన్నారని పోలీసులు తెలియ జేశారు.

చిక్కుబడిపోయిన ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేసే నిమిత్తం జిల్లా మేజిస్ట్రేటు బస్సులను, లారీలను స్వాధీనపరచుకుని నడిపించారు. వారికి కాక రేట్లకు ఆహారం కూడా సరఫరా చేయించారు.

భార్యా, బిడ్డను చంపి భర్త పరారీ

బెంగుళూరు, ఆగస్టు 5: 32 ఏళ్ల వయసు గల ఒకస్త్రీ, మూడేళ్ల వయసు లగు ఆమె కుమార్తె నిన్న నిక్కడ తమ ఇంటిలో మరణించి ఉండటం కనుగొనబడింది.

ఆమె భర్త, 11 యేండ్ల కుమారుడు ఇద్దరూ కనిపించకుండా పోయామైనారు. ఆమె భర్త ఇక్కడి ఒక పారిశ్రామిక సంస్థలో పని చేస్తున్నాడు.

పోలీసులు ఆ యింటికి వెళ్లి చూడగా 8 యేండ్ల వయసు గల అమ్మాయి కనిపించింది. ఈ సమాచారాన్ని పోలీసు డిప్యూటీ కమిషనరు శ్రీ బి. ఎం. బీరాముద్దీన్ నిన్న నిక్కడ తెలియజేశారు.

దాసరి ఒప్పుకొన్న కొత్త చిత్రం

"తాత—మనవడు" పేరు శ్రీ దాసరి నారాయణరావుకు రోజుకొక కొత్త చిత్రం వస్తూవుంది. ఎవ్వరినీ కాదన లేకపోతున్నారు ఆయన. అందుకే పేరును బట్టి అందరికీ అంగీకరిస్తున్నారు. గత రెండు, మూడు రోజుల్లో నల్గురయిదుగురు వచ్చారు ఆయన దగ్గరికి. ఆయన ఒకరికి మాత్రమే చేస్తానని మాట యిచ్చారు. ఆయన ఎవరో పాఠకులకు చెప్పటగా. "నాటకాలరాయుడు, వింత సంసారం" చిత్రాలలో భాగస్వామిగా వుండిన దిడ్డి శ్రీహరిరావుగారే.

శారద వెళ్ళలేదు

రష్యాలో జరిగిన చలనచిత్ర వుత్సవంలో పాల్గొనవలసినదిగా "ఉర్వశి" శారదకు ఆహ్వానం వచ్చింది. ఆమెకు బిరుదు నొసగిన "స్వయంవరం" చిత్రం అక్కడ ప్రదర్శింపబడింది. సూటింగులు సర్దడం వల్ల, వాళ్ల తండ్రిగారికి సర్జరీ చెయ్యడం వల్ల శారద మాస్కో వెళ్లలేకపోయింది. ఆమెకు బెర్లిన్ ఆహ్వానం కూడా వచ్చింది. అక్కడికి కూడా వెళ్లలేకపోయింది. ఇలాంటి ఆహ్వానాలు రావడం లేదు అని తమను పడేవాళ్ళు ఎందరో వుండ, అనివార్య పరిస్థితుల వల్ల వచ్చిన ఆహ్వానాన్ని వినియోగించ లేకపోయింది మన శారద.

పలేటూరి బావ పాటలు

సోవిత్ అర్ట్ పిక్చర్స్ వారి "పల్లెటూరి బావ" చిత్రంలో పాటలన్నీ ప్రజాదరణ పొందాయి. ముఖ్యంగా రెండు పాటలు విశేషంగా అమ్ముడయినాయి. అవి ఏమిటి అ. ఎ. ఇ. సి. 7422 నెంబరు గల రికార్డు "పాడ బావయా" 4424 నెంబరుగల "ఆరోగ్య, ఎయ్యాలే రంగ" పాటలజనాదరణ పొందాయి. ఈ పాటలకు చలపతిరావు కూర్చిన బాణీలు మధురాతి మధురంగా వున్నాయి అంటున్నారు, శ్రోతలు. "భార్యా భర్తలు" హిట్ చిత్రాన్ని అందించిన ప్రత్యగాత్మ, ఏ. వి. సుబ్బారావుగార్లు అంత గొప్పగా తీశారు "పల్లెటూరి బావ" చిత్రాన్ని. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, లక్ష్మి పోటీ పడి నటించారు. రాజబాబు హాస్యం ఒక ప్రత్యేక ఆకర్షణ. రేపటి 15న సవరుగ విడుదల.

పి. ఏ. పి. కొన్న హిందీ కథ

నిర్మాత శ్రీ ఏ. వి. సుబ్బారావు హిందీలో విజయ వంతంగా ప్రదర్శింప బడుతున్న "అన్‌హోనీ" కథను కొనన్నారు. "పల్లెటూరి బావ" విడుదల అనంతరం యీ చిత్రం సెట్టుకు వెడుతుంది.

"సంసార నౌక"లో ఊర్వశి

లోకేశ్వరి ఆర్ట్ పిక్చర్స్ నిర్మించ నున్న మాదిరెడ్డి సులోచన వ్రాసిన "సంసారనౌక" చిత్రంలో కథా నాయికగా పూర్వశ్రీ శారద నటించ నున్నట్టు అవిరే చెప్పింది. నాయకుడు కృష్ణ అని గతవారమే తెలిపాను. చిరంజీవి ఏ. వి. కే. ప్రసాద్ నిర్మించే యీ చిత్రానికి లొల్లిముంత రచనను, చక్రవర్తి సంగీతాన్ని, జి.కె. రాము వాయను నిర్వహిస్తారు. దర్శకత్వం సి. ఎస్. రావ్.

గంగాధరరావు కుమార్తె పెండ్లి

"నిండు సంసారం" నిర్మాత పర్వతనేని గంగాధరరావుగారి కు

సెలెక్ట్ చేసి నేడే చూడండి
4 రోజులు మాత్రమే
పెద్ద కొడుకు (తెలుగు)
శోభన్ బాబు, కాంచన, నాగభూషణం, రాజబాబు, విజయలలిత
మొదలగువారు నటించిన చిత్రం.
దర్శకత్వం : కె. ఎస్. ప్రకాశరావు

హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టరుకు కేండాల్ పతకము

హైదరాబాద్, ఆగస్టు 4: హైదరాబాద్‌లో 1971 సెప్టంబరు వరదల్లో చేసిన ప్రమాదకరమైన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ప్రతాప్ సింగ్‌కు బొంబాయి జీవారక్షణ సంఘం కేండాల్ పతకమును బహూకరించారు.

ప్రస్తుతము శ్రీ సింగ్ నగర క్రైం బ్రాంచిలో పనిచేస్తున్నారు. వీరు తమఅన్న చరులతోఅనేకమందినివరదలనుండి రక్షించారు.

తిరుపతి పౌకిపనివారికి గృహవసతి

తిరుమల, ఆగస్టు 4: తిరుపతి పురపాలక సంఘంవారు యీనెల 1న తేదీన సమావేశమై పూడ్చు, పాకీ పనివారికిగాను రు 1 లక్షఖర్చుతో 50 గృహాలు కట్టించేందుకు తీర్మానించారు. ఈ గృహవసతి పథకానికి కేంద్ర ప్రభుత్వము యీవరకే రు 37 వేలు సబ్సిడీ మంజూరు చేసింది. (స్వ. వి)

పినోదశాలలో అగ్నిప్రమాదం
50 మంది మృతి

డర్గన్, ఆగస్టు 4: 'బల్ ఆఫ్ మాన్'లో సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో 50 మంది దుర్మరణం చెందారు.

పోలీసు అధికారి ఫ్రాంక్ లీడన్ 53మంది జాడ తెలియవలసి వుండగా 50 శవాలు కనుపించినవని ఇంకా ముగ్గురి సంగతి తెలియవలసివుందని చెప్పారు. ఏడంతస్తులు గల ఈ"సమ్మర్ ల్యాండ్" వినోద భవనంలో మొన్న రాత్రి అంత త్వరగా ఎలా మంటలు వ్యాపించినవని ప్రశ్నలు ఉదయిస్తున్నవి.

పోలీసులు 43 మంది బాలురకోసం వెతుకుతున్నారని, వారంతా 15 ఏండ్ల వయసుగల వారేనని పోలీసు అధికారి వెల్లడించారు.

కాంగ్రెస్ ఎం. పి.ల గోధుమ పంట గురించి పార్టీ ఆరా

న్యూఢిల్లీ, ఆగస్టు 4: సభ్యులలో ఎవరికైనా గోధుమ పండించబడుతున్న భూమి ఉన్నదా, ఉన్నపక్షంలో వారు ఈ ఏడాది ప్రభుత్వ ఏజెన్సీలకు ఎంత గోధుమను అప్పగించారనే విషయాలను చెప్పాలని కోరుతూ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ తన సభ్యులకు ఒక సర్క్యులరును పంపించింది.

ప్రభుత్వం చేపట్టిన గోధుమ టోకు వ్యాపార స్వీకార పథకాన్ని విజయవంతం కావించడానికి కొంతమంది పార్టీ సభ్యులు సహకరించలేదన్న ఆరోపణల ఫలితంగా ఈ సర్క్యులరు జారీ చేయబడింది.

పార్టీ సమావేశంలో టోకు వ్యాపార స్వీకార పథకాన్ని గురించి, దుర్భిక్ష పరిస్థితిని గురించి చర్చించారు.

గోధుమలో టోకు వ్యాపార స్వీకార కార్యక్రమాన్ని సభ్యులు సర్వసామాన్యంగా బలపరచినట్లు తెలుస్తున్నది. అయితే పంపిణీ వ్యవస్థలోని కొన్ని దైవల్యల పట్ల శ్రద్ధ వహించవలసి ఉన్నదని వారు భావించారు.

భూమి ఉన్న కొంతమంది పార్టీ సభ్యులు, గోధుమ టోకు వ్యాపారం జాతీయం పట్ల ఉదాసీనంగా ఉన్నట్టు సదేవదే ఆరోపణలు వచ్చాయి.

టోకు వ్యాపార స్వాధీన పథకంలో ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ అది ప్రజలలోని పేదవర్గాలకు సాయపడటానికి ప్రభుత్వానికి సీలు కలిగించిందని సభ్యులు తెల్పారు.

నిన్నటి సమావేశంలో శ్రీ దర్బారాసింగ్ (పంజాబు), శ్రీ బి.ఆర్. శుక్లా (ఎం.పి.) నన్నకారు రైతులకు అప్పు క్రింద వివిధ వ్యవసాయ పెట్టుబడులను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గుర్వధనాన్ని, ధరల పెరుగుదలను అరికట్టడానికి పెద్ద నోటుల చెలామణిని రద్దు చేయాలని కూడా శ్రీ దర్బారాసింగ్ సూచించినట్టు తెలుస్తున్నది.

చీకటి బజారు వ్యాపారం చేస్తున్న పెద్ద వ్యాపారస్థులను జైళ్లో ఉంచితే ధరల పరిస్థితిని అదుపులో పెట్టవచ్చునని శ్రీ శశి భూషణ్ (ఢిల్లీ) చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ చీకటిబజారు వ్యాపారుల సంఖ్య 10,000 మొదలుకుని 12000 వరకు ఉన్నట్టు అంచనా.

దేశంలోని గ్రామీణ జనాభాలో 70 శాతం మందికి సరైన రేషను లభించడం లేదని, పట్టణ జనాభా గట్టిగా అడుగుతారు కాబట్టి వారినంత కన్నా బాగా చూస్తున్నారని శ్రీ ఎం.సి. దాగా(రాజస్థాను)అన్నారు.

యు. పి. లో గొప్ప భూస్వాముల వద్ద ఖంగ ఆహారధాన్యాలు విస్తారంగా ఉన్నాయని శ్రీముల్కరాజిస్వామి(యు.పి.)తెల్పారు.

ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుకోవాలని శ్రీ జె. ఎస్. భరద్వాజ (హిమాచల్ ప్రదేశ్) సూచించారు.

మరి వ్యయాన్ని ఖచ్చితంగా పాటించాలని, అందుకు కాంగ్రెసు వాదులు మార్గదర్శకం కావాలని పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

శ్రీ పెరంబుదూరులో భగవద్రామానుజ మహోత్సవము

శ్రీ పెరుంబుదూర్, ఆగస్టు 4: పక్కడ బూ నెల 15 నుండి 19 వరకు భగవద్రామానుజ మహోత్సవము జరుగుతుంది. ఈ సందర్భంగా అహోబిల శ్రీ వైష్ణవ మహా సమ్మేళనము, శ్రీ పెరుమాళ్ళ శ్రీ భక్తవత్సలాల శోభాయాత్ర, అన్నదానం, సర్వధర్మాల మహోత్సవాలు కూడా జరుగుతాయి.

రాష్ట్రంలో 64 లక్షల విలువగల ఆహార ధాన్యాల పట్టివేత

హైదరాబాదు, ఆగస్టు 4: ఈ మేడాది జనవరి 1వ తేదీనుండి జూలై ఆఖరువరకు దొంగరవాణా, దొంగనిల్వలకు వ్యతిరేకంగా విభావిభాగంవారు జరిపిన దాడులలో సుమారు రు.64 లక్షల ఖరీదుచేసే 61 వేల క్వింటాళ్ల ఆహార ధాన్యాలు పట్టుబడ్డాయని ఆంధ్రప్రదేశ్ గవర్నరు నలహాదారు శ్రీ వి.కె.రావు నిన్న జరిగిన ఒక పత్రికా సమావేశంలో చెప్పారు.

ఆహార ధాన్యాల దొంగరవాణాకు తోడ్పడ్డ 238 లారీలనుకూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇనికాక ఇతరమైన వాహనాలుకూడా చాలా పట్టుబడ్డాయన్నారు.

ఒక్క జూలై నెలలోనే రు.13 లక్షల విలువగల 10 వేల క్వింటాళ్ళధాన్యం పట్టుకోవటం జరిగిందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఆరంభంనుంచి ఇంతవరకు 966 కేసులు నమోదుచేయడం జరిగిందని, వీటిలో1442మంది ఇరుక్కున్నారని ఆయన అన్నారు.

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటన

కొరతలు కల్పితమైనవే, ప్రభుత్వం నేరస్థులకు రక్షణ కల్పిస్తుందన్న పార్టీ వాదాన్ని ఈ ఉద్యమం నిరసించిందని ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ రాజశేఖర రెడ్డి అన్నారు. కనుక కొరతలు నిజంగా ఏర్పడలేదని ఆయన అన్నారు.

దొంగ నిల్వలను కనుగొనేందుకు ప్రజలు సహాయపడాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని, ఆ సహాయం దొంగనిల్వలు బయటికి తెచ్చే ఉద్యమరూపంలో గుంటూరు, విజయవాడ, తదితర ప్రదేశాల్లో అందించబడుతున్నదని ఆయన అన్నారు. ప్రజల సహకారాన్ని ప్రభుత్వం నిజంగా కోరుతోందా అని తనకు సందేహంగా వుందని, దొంగనిల్వలను పూర్తిగా బయటికి లాగేందుకు తమతో సహకరించమని ప్రజలిప్పుడు ప్రభుత్వాన్ని కోరాల్సివుంటుందని ఆయన అన్నారు. ఒక్క దొంగనిల్వదారునైనా ప్రభుత్వం కైదు చేయలేదని, నిల్వలను బయటికి లాగిన 372మంది పాలంటీర్లను మాత్రం ప్రభుత్వం నిర్బంధించిందని ఆయన బాధపడ్డారు.

ధరల పెరుగుదల, నిరుద్యోగంవంటి వివిధ సమస్యలపై ఈనెలాఖరువారంనుంచి దేశవ్యాప్తంగా ఆందోళన జరపాలని సంయుక్త సోషలిస్టు పార్టీ నిశ్చయించింది.

'భారత్ బంద్'తో సహా ఈ ఆందోళనలో సహకరించమని ఇతర ప్రతిపక్షాలను కోరేందుకు శ్రీయుతులు కర్పూరీఠాకూర్, రాజనారాయణ్, రబీరేలు ఆయా పార్టీల నాయకులలో సంప్రతింపులు ప్రారంభించారని అఖిలభారత్ సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యాచరణ సంఘం కన్వీనరు శ్రీ సతీష్ అగర్వాల్ నిన్న హైదరాబాదులో ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేశారు.

శ్రీ పి. రామమూర్తి హెచ్చరిక

45 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతికి రు.560 కోట్లు విదేశీ మారకాన్ని ఖర్చుపెడితే పరిశ్రమలకు కావలసిన విడిభాగాలు, ముడిపదార్థాలు లేక పారిశ్రామికరంగం మరీ కుంటుపడగలదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. రామమూర్తి నిన్న బెంగుళూరులో కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీనికి బదులుగా భూస్వాములు స్వప్రయోజన పరులనుండి బలవంతంగా ధాన్యాలను సేకరించాలని ఆయన అన్నారు. వారివద్ద తగినన్ని నిల్వలు న్నాయంటారా అని ప్రశ్నించగా, దరఖాస్తువిస్తే ధాన్యాలు లభిస్తాయనడంలో అర్థం అదేనని ఆయన అన్నారు.

రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం
శాసన సభ్యురాలి విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 4: బీడు భూములలో తోటల పెంపకం పథకాన్ని అమలు జరుపడం ద్వారా రాయలసీమ, తెలంగాణా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిపరచవలసిన అవసరతను గురించి ప్రభుత్వానికి నచ్చజెప్పవలసినదిగా కోరుతూ శాసనసభ్యురాలు జి. కమలాదేవి గవర్నరు సలహాదారు శ్రీ శరీన్‌కు ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ఈ పథకాన్ని అమలు జరిపేందుకు మిలటరీవారిని— పి. ఆర్. పి. లను, విద్యార్థులను గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగులుగా వున్న కూలీలను పనియోగించుకోవచ్చునని ఆమె సూచించారు.

కొత్తగూడెం నుండి జైలదిళ్ల గనుల వరకు రైలుమార్గము వేయాలని, సహజ సౌకర్యాలున్న క్రిష్ణాపట్నం(నెల్లూరుజిల్లా) రేవును ఆక్కువ ఖర్చుతో పెద్ద రేవుగా మార్చవచ్చునని, ఆ ప్రాంతములో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించాలని ఆమె సూచించారు.

ప్రకాశం జిల్లాలో ఒక ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించే విషయమై ఆలోచించవలసినదిగా కమలాదేవి గవర్నరు సలహాదారుకు విజ్ఞప్తి చేశారు. (స్వ. వి)

దక్షిణ రైల్వేలో బొగ్గు కొరత వల్ల రైళ్లు రద్దుఅయ్యే పరిస్థితి

మద్రాసు, ఆగస్టు 4 : బొగ్గు పరిస్థితి మెరుగు కాకపోతే రైళ్లను రద్దు చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చని దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ వి. రామనాథం పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఈ సందర్భాన ఆయన రద్దు చేయవలసి వచ్చే రైళ్లలో మీటరుగేజులో మద్రాస్—తిరుచ్‌నగర్ జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాస్—తిరుచిరాపల్లి, ఎక్స్‌ప్రెస్, మద్రాస్—త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్, మద్రాస్ — — తిరుచిరాపల్లి రాక్‌ఫోర్టు ఎక్స్‌ప్రెస్, తిరుచిరాపల్లి — ట్యూటికారన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, బ్రాడ్‌గేజులో మద్రాస్ —బెంగుళూరు మెయిల్లు, కొచ్చిన్— కాలికట్ ఎక్స్‌ప్రెస్‌లు, ఈరోడ్— తిరుచిరాపల్లి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆయన పేర్కొన్నారు.

ప్రయాణికులకు అసౌకర్యం తగ్గించేందుకు కొన్ని స్లీపరు రైళ్లను ఎక్కువ పెట్టెలతో నడపవలసినట్టు జనరల్ మేనేజర్ తెలియజేశారు.

రావలసిన బొగ్గు వోడ ఒకటి రానందున బొగ్గును రేషన్ చేయవలసి వచ్చింది. ఇందువలన తిరుచిరాపల్లి, ఒల్వకోట డివిజన్‌లలో కొన్ని పాసింజరు రైళ్లను రద్దు చేయవలసి వచ్చింది. బొగ్గు పొదుపు కోసం స్టీము ఇంజనులలో నడిచే కొన్ని దూర ప్రయాణ మెయిలులు, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేయవలసిన అవసరం ఏర్పడవచ్చనీ పరిస్థితిని చూచుకొని వివరాలు తరిమిలా వెల్లడించబడుతాయని ఆయన చెప్పారు

మైసూరు, గుంతకలు డివిజన్‌లలో పరిస్థితి మెరుగు

మైసూరు డివిజన్‌లో సిబ్బంది క్రమంగా పనిలోకి రావటం ప్రారంభించటంతో అక్కడ పరిస్థితి మెరుగు అయింది. సిబ్బంది సమ్మె వలన రైళ్ల నడపకు అవాంతరం నిర్వహించిన సుందరం, డివిజన్‌లో కూడా పరిస్థితి మెరుగు అయింది. సమ్మె రైళ్ల నడక మెరుగు అయింది.

దూరపు రైళ్లే పరిస్థితి

అనంతపురం, ఆగస్టు 4 : దూరపు రైళ్లలో జరిగిన సమ్మె పరిస్థితులు అసౌకర్యాలు కలిగించినట్లు సమాచారం తెలియరాలేదు. దూరపు ప్రయాణపు రైళ్లలో ఎంతో గిరాకీ గమ్మె ప్రారంభమైన నేటికి మూడవరోజు.

అంతర్జాతీయ ద్రవ్యనిధిలో మార్పులు
భారత్ సహా పెక్కు వర్ధమాన దేశాల భావం: చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : ప్రపంచ దేశాలచే యిప్పుడు చర్చించబడుతున్న ద్రవ్య సంస్కరణలను ఆచరణలో పెట్టాలంటే, అంతర్జాతీయ ద్రవ్యనిధిలో కొన్ని మార్పులు అవసరమని భారతదేశము, కొన్ని వర్ధమానదేశాలు భావిస్తున్నాయి.

ఇటీవల వాషింగ్టన్‌లో జరిగిన 20 దేశాల బృందం వారి సమావేశంలో పాల్గొన్నతరువాత విన్న తిరిగివచ్చిన ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్, విలేఖరులతో మాట్లాడుతూ, ప్రత్యేక ధన స్వీకారహక్కులను అభివృద్ధి కలిపాలకు సంబంధించిన పెట్టుబడితో జోడించాలన్న వర్ధమానదేశాల కోర్కెను అమెరికా, జపాన్, పశ్చిమజర్మనీలు యింకా సంకోచాలతో వున్నాయని అన్నారు.

అయితే పశ్చిమజర్మనీ మాత్రం, వర్ధమాన దేశాల శ్రేయస్సుకు అవసరమైతే కొంతవరకు ఆచరణ సాధ్యమైన పరిష్కార మార్గాన్ని గురించి పరిశీలించటానికి విముఖంగా లేదు.

ఆగస్టు 24న సార్వత్రిక సమ్మె

హైదరాబాదు, ఆగస్టు 4 : ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి కారణమవుతున్న ప్రభుత్వ విధానాల నట్లా నిరసనగా ఈ నెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరపాలని వివిధ కార్మిక సంస్థలు ఆదేశించాయి.

బ్యాంకు సిబ్బంది, దుకాణ ఉద్యోగులు, హింద్ మజ్దూర్ పంచాయత్, స్టేట్ యూనియన్ కాంగ్రెసు ఈ ఆదేశం ఇచ్చాయి.

ఆహారం మరియు ధరల విషయంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడినట్లు వారొక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సామాన్య పౌరునికి ఇందువల చాలా కష్టనష్టాలు లిగాయని పేర్కొన్నారు. బియ్యం, వంట నూనెలు, జొన్న, గోధుమ వంటి సరుకుల ధరలు గత 6 మాసాలుగా పెరుగుతూ వచ్చినవని వివరించారు.

ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని, వారు విమర్శించారు. భూస్వాములకు,అక్రమ లాభార్జనపరులకు ప్రభుత్వం లొంగిపోయిందని ఆరోపించారు. దాచిన సరుకు పైకి తీయడం మిల్లర్లు భూస్వాములపై చర్యలు తీసుకోవడం, పట్టణాలలో రేషనింగు, పల్లెలలో చౌకధరల దుకాణాలు తగు పరిష్కారంగా సూచించారు.

అనంతపురం న్యాయవాదుల సంఘాధ్యక్షుడు

అనంతపురం, ఆగస్టు 4: అనంతపురం న్యాయవాదుల సంఘాధ్యక్షుడుగా శ్రీ కుప్పా కృష్ణయ్య, కార్యదర్శిగా శ్రీ పి. జయనాయుడు ఎన్నికైనారు. (స్వ. వి)

రష్యాకు మైకా ఎగుమతులు

న్యూఢిల్లీ, ఆగస్టు 4 : భారత ప్రభుత్వ లోహాలు —ఖనిజాలు సంస్థ ప్రతినిధులకు సోవియట్ దిగుమతి సంస్థ ప్రతినిధులకు మధ్య నిన్న నిక్కడ ఒక కంట్రాక్టు కుదిరింది. దీని ననుసరించి రు. 530 లక్షల విలువ మేరకు మైకా సోవియట్ యూనియన్‌కు ఎగుమతి కావలసి వున్నది.

ఈ కంట్రాక్టుతో మొత్తం రు. 13 కోట్ల 70 లక్షల విలువకు మైకా ఎగుమతులు జరపడానికి ఈ సంస్థ అంగీకరించింది. మరో రు. 4 కోట్ల విలువకు ఎగుమతులు గురించి సంప్రతింపులు సాగుతున్నాయి.

ఈ ఏడాదిలో రు. 18 కోట్ల విలువకు మైకా ఎగుమతులు జరుగుతాయి.

అణ్వస్త్రపరీక్షలపూర్తివిరమణకు కామన్వెల్తు రాజ్యాల విజ్ఞాపన

అటావా, ఆగస్టు 4: ఆఫ్రికా నిముషంలో భారతదేశం ప్రతిపాదించిన రాజీ సూత్రాన్ని ఆమోదించి, కామన్వెల్తు అధినాయక సమితి సభ నిన్న, అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికకు అంటిపెట్టుకొని వుండవలసినదిగా అణుశక్తి దేశాలకు అన్నిటికీ విజ్ఞప్తి చేసింది.

ఈ మహాసభ సంఘం ఒకటి యింతకు ముందు తయారు చేసిన ముసాయిదా యిటీ ఎల వాతావరణ పరీక్షలు జరిపిన చైనా, ఫ్రాన్సులను లభికింపించటానికి తలపెట్టింది. అంతేగాక యితర అణుశక్తి దేశాలను గూడా కటినమైన పదజాలంలో ఉదహరించింది.

ఆ ముసాయిదా మార్చా, బ్రిటన్, కెన్యాలతో సహా చాలా దేశాలకు ఆమోదయోగ్యం కాదేమ. ఇది యిట్లా వుండగా నుంచి కైనా యిటీలో ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలను పూర్తిగా నిషేధించిన న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు, ఆ ముసాయిదా విజ్ఞప్తి ఆమోదించబడాలని పట్టుబట్టారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడిక పదవ వార్షికోత్సవం సందర్భంలో—ఆగస్టు 5—న యీ విజ్ఞప్తిని వెంటనే జారీ చేయాలని యీ రెండు దేశాలు పట్టుదల చూపించాయి.

శాంతియుత ప్రతిఘటన విరమణకు న్యూజిలాండు విర్ణయం

విలింగ్‌టన్, ఆగస్టు 4: ఫ్రెంచి అణ్వస్త్ర పాలన పరీక్షలపట్ల శాంతియుతంగా కొనసాగిస్తున్న ప్రతిఘటనను న్యూజిలాండ్ సోమవారంనాడు విరమిస్తున్నది. ఆ దేశ ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగ ప్రాంతం నిషేధిత సూచనగా నేటి పుంజుకోనుంది. న్యూజిలాండ్ యుద్ధనౌక ఆక్లాండ్‌లో ఆ ప్రాంతం చేరినట్లు ప్రధాని కీర్ తెలిపారు. మంత్రి శ్రీ అల్డర్ హాల్ చేత ప్రకటించారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఆగస్టు 4: బొంబాయి మార్కెట్‌లో క్లోజింగ్ వేళకు ధరలు ఈ విధంగా వున్నాయి—

బంగారము	
నగరమ్	310—00
స్టాండర్డ్	372—00
వెండి	
రెడి	695—00
నూళ్లు	
సమవలో కోస్	
మొదట 100—	40—78
120—	34-44
150—	29—35
సెంబరికోస్:	
మొదట 100—	40—25
120—	33—90
150—	28-76
ఆముదం	
మొదటివట్టు	70—00
కమర్షియల్	65—00
నూనె గింజలు	
వాయిదా వ్యాపారం	
ఆముదాలు జూలై	—
" సెప్టెంబర్	246 -50
అవిసె చిన్నవి	138—00
" బోల్డ	140—00

రాజోలుదగ్గర కె. సి. కెనాల్‌కు మళ్ళీ గండి

ప్రిడ్డుటూరు, ఆగస్టు 4 : కె. సి. కెనాల్‌కు రాజోలు దగ్గర మళ్ళీ గండిపడిందని తెలియవచ్చింది.

గత 15 రోజులలో కె. సి. కెనాల్‌కు గండి పడటం యిది రెండవసారి. వారం దాకా నీటిసరఫరా పునరుద్ధరణ సాధ్యం కాదని తెలుస్తోంది. రైతులు ఆందోళన చెందుతున్నారు.

కనుబడుట లేదు

ఊరే గురువాధంగారికి ...

నాన్నా! మీరు ప్రస్తుతం యెక్కడ వున్నదీ తెలియడం లేదు. నాకు తేదీ 23—8—73 నాడు నెల్లూరులో వివాహం జరుపబడునట్లు నిశ్చయమైనది. మీరు తప్పక వచ్చి దగ్గరవుండి జరిపించగోరుచున్నాను. ఇట్లు మీ కుమారుడు, ఊరే సుబ్బారావు, నెం. 31, జ్యోతిరామలింగం వీధి, భజన కోవిల్ వీధి, కోడంబాకం, మద్రాసు—600024.

నాకు ఎంతో ఇష్టం- స్కూటర్ నడిపే, ఈలవేసే చేతికి చిక్కనిపిల్ల ....మజా నిచ్చే గోల్డ్ స్పాట్
is the registered trademark of Parle Bottling Co. PVT. LTD.

వాడండి! ధరించి ఆనందించండి!!
అశోకా టెక్స్‌టైలు కంపెనివారి
మార్కు గోల్డెన్ ఫిష్ బ్రాండ్
లుంగీలు, మరియు చేతిరుమాలులనే వాడండి
SQ×SQ Golden Fish ASOKA TEXTILE CO. MADRAS
క్వాలిటికును, డిజైనులకును గ్యారంటీ రంగులు
మా ప్రత్యేకత 100x100 80x80 80x60 60x40 40x40
యీ నెంబర్ల క్వాంటిటీలు అన్నిషాపులలో దొరుకును
MFRS ASOKA TEXTILE CO., 46, VENKATA MAISTRY STREET, P. B. No 1916, MADRAS 600001.
ఆంధ్రప్రదేశ్‌కు పెర్లింగ్ ఏజంట్లు:
C. H. V. S. ప్రసాదరావు, కిరణ్ 148, వన్నలత. విజయవాడ-1

తలనొప్పా? ఒళ్లునొప్పులా? ఫ్లూవా?
FDS/AS/1919 TE
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
SALOFEN
శాలోఫెన్ తలనొప్పి, ఫ్లూ, వంటినొప్పి, ఒళ్ల నొప్పులకు అతి నిశ్చయంగా, శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తుంది. ఇది నిరపాయకరమైనది. శాలోఫెన్ కాప్టర్లు సిఫారసుచేసే వటువైన ప్రక్రియ కలిగియుండి.

దంతవైద్యులు అంటున్నారు.
నియమానుసారం రోజూ పళ్లు ఇరుళ్లు తోముకుంటే ఇరుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.
ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును సక్రమంగా రోజూ వాడుచున్నవారు అయాచితంగా అంటున్నారు.
"ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ప్రతి రోజూ దానిని వాడమని సిఫారసించిన వైద్యునికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు" (సంతకం) విభూతిభూషన్ ఘోష్, కలకత్తా.
"మీ ప్రపంచ ప్రఖ్యాతమైన టూత్‌పేస్టును చాలా చిన్నతనం నుండి నియమానుసారంగా రోజూ వాడుతున్నాను. ఈ వాడికి నా పళ్లన్నీ చెక్కు చెదరకుండా వున్నాయి. అన్నిటి కంటె ఫోర్‌హెన్స్‌ను ఉత్తమమైనదిగా నేను నమ్ముతున్నాను. అది ఒక దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు కావటమే అందుకు ముఖ్య కారణం" (సంతకం) ఎస్.ఎస్. చటర్జీ, కోయంబత్తూరు.
ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టు సక్రమ దంత సంరక్షణ కోసం, ఫోర్‌హెన్స్ టూత్‌పేస్టును, ఫోర్‌హెన్స్ రబుల్-టిష్టల్ బ్రష్‌ను, రాత్రి, పుదయం, ఉపయోగించండి....నియమానుసారంగా మీ దంత వైద్యుని వద్దకు వెళ్లండి!
Orham's FOR THE GUMS
ఉచితం! "దంతములు, ఇనుప్లు గురించి తీసుకో వలసిన శ్రద్ధ అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము".
*మీ ప్రతి కోసం 20 పైసల తపాలా బిళ్లలను (తపాలా బిళ్లలైతే) మేనేజర్ తెంబర్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10081, బొంబాయి-18 ఈ కూపన్ తోపాటు పంపండి.
Z 3
పేరు: _____ వయస్సు: _____
చిరునామా: _____
*ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దూ, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, పిలలో పైన తెలపబడిన భాష ప్రకారం కోరగలరు.
ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు
105F-162 Tel R.

సెలెక్ట్ చేసి నేడే చూడండి
4 రోజులు మాత్రమే
పెద్ద కొడుకు (తెలుగు)
శోభన్ బాబు, కాంచన, నాగభూషణం, రాజబాబు, విజయలలిత
మొదలగువారు నటించిన చిత్రం.
దర్శకత్వం : కె. ఎస్. ప్రకాశరావు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
Form STU స్కీమ్ నెం. 366/72

(1964, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల విబంధనలలోని 315 వ విబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, శీఘ్రవంతంగాను, సక్రమముగాను రోడ్డు రవాణా సర్వీసులను నిర్వహించుటకు యీ క్రింది షెడ్యూలులోని ప్రాంతము/మార్గములకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయములో ఉన్నది.

ఈ మేరకు క్రింది షెడ్యూలు II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939, మోటారు వాహనముల చట్టంలోని 68-ఎఫ్ సెక్షన్ క్రింద ప్రజల ఎరుక నిమిత్తము ఈ క్రింద ప్రకటించబడుచున్నది:

షెడ్యూలు—I

1. పథకము ఉద్దేశించిన ప్రాంతము: నెల్లూరు—మద్రాసు
లేక మార్గము.

షెడ్యూలు—II

1.	మార్గం (బయలుదేరు స్థలం, గమ్య స్థానం— మార్గములోని ముఖ్య స్టేషనులు మార్గం దూరం).	నెల్లూరు — మద్రాసు (వయా) గూడూరు, నాయుడుపేట, తడ (172 కిలోమీటర్లు)
2.	టవున్ (సర్వీసు లేక మఫిషియల్ సర్వీసు) మఫిషియల్ సర్వీసు అయినట్లయితే —ఆర్డినరీ సర్వీసు లేక ఎక్స్‌ప్రెస్ సర్వీసు తెలుపుము.	మఫిషియల్ సర్వీసు— స్టేజి క్యారేజ— ఆర్డినరి/ఎక్స్‌ప్రెస్
3.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా తొలగించి ఒక్కొక్క మార్గంలో రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన స్టేజి క్యారేజీల సంఖ్య.	ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను, మరియు ఉద్దేశించిన రూటులో కొన్ని పార్శ్వములకు స్టేజి క్యారేజి పర్మిట్లు కలిగియున్న వారిని తప్ప, యితరులను పూర్తిగా తొలగించి 12 బస్సులను నడిపే ఉద్దేశం కలదు.
	(ఎ) పైన	నెలూరు
	(బి) కిపనిటి	44 నుండి 54 పీటంగ్ కెపాసిటీ.
4.	ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగాతొలగించి ఒక్కొక్క మార్గంలో రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించదలచిన బస్సులసంఖ్య	ఇతర రాష్ట్ర రవాణా సంస్థలను మరియు ఉద్దేశించిన రూటులో కొన్ని పార్శ్వములకు స్టేజి క్యారేజి పర్మిట్లు కలిగియున్న వారిని తప్ప, యితరులను పూర్తిగా తొలగించి 17 బస్సులు నడిపే ఉద్దేశం కలదు.
5.	బస్సు ఏయే వేళలలో నడుపదలచినది	రాకపోకల వేళలు ఈ క్రింద ఇవ్వబడినవి
6.	సర్వీసుల సక్రమ నిర్వహణకు, ప్రత్యేక సందర్భంలో నిర్వహించుటకు రిజర్వు సందు ఉంచబడు బస్సుల సంఖ్య.	షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు ఆవశ్యకమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం రిజర్వులో ఉంచబడును.
7.	బస్సు నిల్వచేయు, మెయింటెనెన్సుకు మరమత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతం ఉన్న మరియు ఎ కిషన్ అర్టి సి క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిలుపుటకు, మెయింటెనెన్సుకు రిపేర్లకు వసతులు ఉండగలవు.
8.	ప్రయాణికుల సౌకర్యార్థం చేయదలచిన ఏర్పాట్లు.	ముఖ్య కూడలి ప్రాంతాలలో బస్సుస్టేషనులు మరియు వేయిటింగ్ షెడ్డులు నిర్మించబడును. అదనంగా సేవిలాంలో ముఖ్య ప్రదేశములలో మంచ

"మచిలీపట్నం రకం" బోటుకు ప్రారంభోత్సవం

బందరు రేవులో వ్యాపారం అభివృద్ధికి చర్యలు

మచిలీపట్నం, ఆగస్టు 4: "మచిలీపట్నం రకం" బోటుకు నిన్న సాయంత్రం పోర్టు ఆఫీసరు శ్రీ జె. లింగనాయకులు జలప్రవేశోత్సవం జరిపారు. బందరు రేవులో వ్యాపారం పునరుద్ధరణకునాను 45 టన్నుల తాపారు గల ఈ రకంబోటు 25 ను గయారు చేయించబడుచున్నారు.

ఒక్కొక్కదానికి రు 50 వేలు ఖర్చు అవుతుంది. అన్నిబోట్లు నిర్మాణం అయినప్పుడు వెయ్యి టన్నుల తాపారుపుంటుంది. ఎనిమిది నుంచి పది రోజుల్లో ఒక ట్టి మరుకు సరుకు ఎగుమతులు.

కేంద్ర పరిశ్రమలశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం క్రితం మంగళవారంనాడు హైదరాబాదులో స్వయం ఉపాధి పథకానికి ప్రారంభోత్సవం చేశారు. గవర్నర్ సంపాదారు శ్రీ నరేన్ సభకు అధ్యక్షత వహించారు.

ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుల ఊరేగింపు

ఖమ్మం, ఆగస్టు 4: బియ్యం కిలో రూపాయి, బొగ్గులు కిలో 80 పైసల వంతున, కిరోసిన్, వంట నూనెలు, ఎరువుల వంటి అవసర వస్తువులను కంట్రోలు ధరలకు అమ్మాలని కోరుతూ 5 వేలమంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు నేడు ఇక్కడ ఒక ఊరేగింపు జరిపారు.

తరువాత వీరు కలెక్టరుకు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

కడపలో ప్రకాశం పార్కు ప్రారంభోత్సవం

కడప, ఆగస్టు 4: ఇక్కడ కాలేజికి సమీపంలో, ప్రకాశం శతజయంతి స్మారకార్థం ఏర్పాటుచేసిన పబ్లిక్ పార్కుకు 5 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది సభకు జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి అధ్యక్షత వహిస్తారు. (స్వ. వి.)

కర్నూలుజిల్లాలో తీవ్ర దుర్భిక్షం

జిల్లాపరిషత్ అధ్యక్షుని విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 4: కర్నూలుజిల్లాలో బొత్తిగా వర్షాలు పడనందున భయంకరమైన కరువు పరిస్థితి ఏర్పడినదని, చాలా గ్రామాలలో మంచినీటి కొరత, ఆహార ధాన్యాల కొరత ఏర్పడినదని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ధరలు నూరు శాతం పెరిగాయని, ఫలితంగా బలహీనవర్గాల ప్రజలు భయపడిపోయారని, ఇలాంటి క్లిష్ట సమయంలో కరువు ప్రాంతాలలో అమలు జరిపే సహాయ కార్యక్రమాన్ని ఆపివేయడం ఆశ్చర్యకరంగా వుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వెంటనే యీ సమస్యను కేంద్రం దృష్టికి తెచ్చి, సహాయ కార్యక్రమం వనులు నిలిపివేయబడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

ఇకనుంచి సెంట్రల్ ఇంగ్లీష్ సంస్థచే డిగ్రీలు ప్రదానం: డైరెక్టర్ వివరణ

హైదరాబాద్, ఆగస్టు 4: హైదరాబాద్‌లోని ఇంగ్లీషు, విదేశీ భాషల కేంద్ర సంస్థ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు అండ్ ఫారిన్ లాంగ్వేజెస్) ప్రతిపత్తిని భారత ప్రభుత్వము, విశ్వవిద్యాలయ స్థాయికి పెంచడంతో, ఈ సంస్థ యిప్పుడు డిప్లొమాలకి బదులు డిగ్రీలని ప్రదానం చేయాలని సంకల్పించింది.

ఈ సంస్థ 1958లో నెలకొల్పబడింది. దీని నిర్వహణను, పూర్తిగా భారతప్రభుత్వమే భరువుతున్నది.

ఈ సంస్థ మూడు డిగ్రీలను ప్రదానం చేయ సంకల్పించిందని, సంస్థ డైరెక్టరు డాక్టర్ రమేష్‌మోహన్ నేడు విలేకరులకు తెలియజేశారు. అవి, పోస్ట్ ఎం. ఏ. లక్ష, ఎం. లిట్, (2) ఇంగ్లీషు బోధనలో ప్రత్యేక శిక్షణ అభ్యసించినవారికి ఎం. ఇడి, (3) పి. హెచ్. డి.

ప్రత్యేకమయిన బ్రాంచీలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాలను కూడా, ఈ సంస్థ ప్రదానం చేస్తుంది.

ఈ సంస్థకు పుస్తకాలు, పరికరాలు, సిబ్బందికి విదేశాలలో శిక్షణ, విదేశాల నిపుణులను ఈ సంస్థకు రప్పించటం యీ అనేక విధాలుగా పోర్డు ఫౌండేషన్ సహాయం అందజేసింది.

టి. వి. యూనిట్, టి. వి. విభాగం రేడియో మరియు రికార్డింగ్ యూనిట్, ముద్రణ విభాగాలు, వివిధ శాఖల డిపార్టుమెంట్లు యీ సంస్థకి ఉన్నవి. కిందటి సంవత్సరం జర్మను డిపార్టుమెంటు ప్రారంభించబడింది.

ఈ విద్యా సంవత్సరం ఫ్రెంచి, రష్యన్ డిపార్టుమెంట్లు క్రమేపీ, స్పానిష్, చైనీస్, అరబిక్, జపనీస్ డిపార్టుమెంట్లు ప్రారంభం కాగలవని డాక్టర్ రమేష్‌మోహన్ తెలియజేశారు.

కరస్పాండెన్సు కోర్సును కూడా యీ సంస్థ నిర్వహిస్తున్నది.

జిల్లా సెషన్సుజడ్జీల ఎంపిక వ్యవహారం

హైదరాబాద్ న్యాయవాదుల ఆరోపణల ఖండన

రాజమండ్రి, ఆగస్టు 4: హైదరాబాద్ నగర సివిల్‌కోర్టు న్యాయవాదుల సంఘం జూలై 16 న అధికారులకు పంపుకున్న విజ్ఞాపనాపత్రం— జిల్లా సెషన్సుజడ్జీలుగా ఎంపిక చేయడానికి అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను కించపరచేదిగా వుందని రాజమండ్రి న్యాయవాదుల సంఘం సమావేశము విమర్శించింది. విజ్ఞాపన పత్రములోని అంశాలను, ధోరణిని ఖండించింది.

జిల్లా సెషన్సు జడ్జీలుగా నియమించడానికి హైకోర్టు సిఫార్సు చేసినట్లు చెప్పబడుతున్న ఆరుగురు అభ్యర్థుల పరువు ప్రతిష్ఠలను భంగపరచేదిగా విజ్ఞాపన పత్రము వుందని, అందులో శ్రీ హనుమంతరావుపై చెయబడిన ఆరోపణలన్నీ తప్పుడు పని సమావేశము విమర్శించింది.

విజ్ఞాపనాపత్రమును పట్టించుకో వద్దని — అది ఎవరికైతే పంపబడినదో ఆ అధికారులను కోరేందుకు సమావేశం తీర్మానించింది.

మొన్న జరిగిన యీ సమావేశానికి న్యాయవాదుల సంఘాధ్యక్షులు శ్రీ వి. ఎస్. శర్మ అధ్యక్షత వహించారు. తీర్మానాల నకళ్లు శ్రీ నరేన్‌కు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ప్రధానికి, హైదరాబాద్ నగర సివిల్‌కోర్టు న్యాయవాదుల సంఘానికి, దేశీయాంగశాఖ మంత్రికి పంపారు.

కమ్యూనిస్టు పార్టీ ఆందోళన ప్రజలను వంచించడానికే: లక్ష్మన్న ప్రకటన

తెనాలి, ఆగస్టు 4: "తమిళ ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగి పోవటానికి ప్రభుత్వ లోపభూయిష్ట ఆర్థిక విధానాలు, పర్మిట్ లైసెన్స్ కోటా విధానాలు మాత్రమే కారణం. ఉత్పత్తులు పెరిగితే ధరలు తగ్గుతాయన్న నిజాన్ని ఒప్పుకోవటానికి కేంద్రమంత్రి శ్రీ చవాన్‌కీ, కాంగ్రెసు పార్టీకి భయమై ఆరు సంవత్సరాలు పట్టిందంటే, ఈ దేశం అభివృద్ధి చెందటానికి యింకా ఎన్ని రోజులు పడుతుందో అర్థం చేసుకోండి" అని ఇక్కడ కాకాని మెమోరియల్ క్లబ్‌లో జరిగిన తెనాలి తాలూకా స్వతంత్ర పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకులు సర్దార్ గౌతులచ్చన్న హెచ్చరించారు.

మట్టుప్రక్కల గ్రామాలనుండి 4 వందల మందికి పైగా హాజరయిన ఈ సమావేశానికి శ్రీ సొంవల్లి శివరామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

"ఒక ప్రక్క కమ్యూనిస్టు పార్టీ వారు ప్రభుత్వ కంట్రోలు విధానాలను సమర్థిస్తూ ఆంధ్రప్రాంతంనుండి బియ్యాన్ని కేరళ రాష్ట్రానికి తరలించవలసివచ్చినదని కోరుతూ మరో ప్రక్క అధిక ధరలు తగ్గాలని ఆందోళన చేయటం ప్రజలను వంచించటం మాత్రమే అవుతుంది. మిల్లర్లు మార్కెట్‌ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికితక్కువ ధరకు 70 పైసలు నష్టాలు చేస్తుంటే మిగతా 30 పైసలు అధిక ధరలకు అమ్ముకున్నారనేది ప్రభుత్వానికి తెలియదా? యిది లోపభూయిష్ట విధానం కాదా?" అని శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

తొలుత అడ్వకేటు శ్రీ మాదినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

గుంటూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ దావులూరి సోమశేఖరరావుపందన సమర్పణ చేశారు. (స్వ.వి)

మైసూరుకు జొన్నలు అక్రమరవాణా కదిరివద్ద 10 లారీలు పట్టివేత

హైదరాబాదు, ఆగస్టు 4: అనంతపురం జిల్లాలో కదిరి సమీపాన జొన్న బస్తాలు మైసూరుకు తీసుకువెడుతున్న 10 లారీలను పౌరసరఫరాల శాఖవారు మొన్నరాత్రి పట్టుకున్నారు.

నిఘా విభాగం (చిత్తూరు) డివై. ఎస్. పి. ఈ లారీలను తమ సిబ్బంది సహాయంతో ఆటకాయించారు. రెండు చోట్ల ఐదు లారీలు చొప్పున అని పట్టుబడ్డాయి. 804 బస్తాలు దొరికాయి. వాటిలో సరుకు విలువ రు. 81 వేలు. లారీలలో ఉన్న 31 మందిని అరెస్టు చేశారు. లారీలు కోర్టుకు పంపబడినవి.

తిరుపతిలో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

తిరుపతి, ఆగస్టు 4: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యమున యిక్కడ ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర చికిత్సా శిబిరానికి మొన్న దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం అరిపారు.

ఈ సారి యీ శిబిరంలో హైదరాబాద్ సరోజినిదేవి ఆస్పత్రి సర్జన్ డా. పి. శివారెడ్డి ఆపరేషన్లు చేస్తున్నారు. హైదరాబాదునుండి వచ్చిన 17 మంది డాక్టరు పని చేస్తున్నారు.

కంటి చికిత్సకై 1067 మంది రాగా, ఆపరేషన్లకు 442 కేసులను శిబిరం ఇన్‌చార్జి వైద్యుడు డా. పి. రంగారెడ్డి, ఆయన సిబ్బంది నిర్ణయించారు. (స్వ.వి.)

స్త్రీని వేధించినవేరానికి సంవత్సరం జైలుశిక్ష

కుప్పేడు, ఆగస్టు 4: దర్శి తాలూకా గంగదొనకొండ గ్రామం మాజీ మున్సిఫ్ మోతాటి పిచ్చిరెడ్డి ఆ గ్రామానికి చెందిన ఒక స్త్రీ బలాత్కరించ ప్రయత్నించాడన్న ఆరోపణపై ఒంగోలు అడిషనల్ అసిస్టెంట్ జడ్జి ఒక సంవత్సరం జైలు శిక్ష పిచ్చిరెడ్డికి విధించారు.

గత నవంబరులో ఆ స్త్రీ బాహ్యానికి వెళ్లగా పిచ్చిరెడ్డి అనుచైబడి వేధించుకుతిన్నాడని, బలాత్కరించ ప్రయత్నించాడని ఆరోపించబడింది. ఇద్దరు ఆ దృశ్యాన్ని చూచి ఆమెను రక్షించారు. ఆమెకురిచేడు పోలీసుస్టేషనుకు ఫిర్యాదు చేసింది.

కురిచేడు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. శాంసన్ దర్యాప్తు చేసి నేరారోపణ చేశారు.

ఆడపిల్లలను వేధించుకుతిన్న వారికి జరిమానా విధింపు

కాకినాడ, ఆగస్టు 4: ఆడపిల్లలను వేధించుకు తిన్నారన్న ఆరోపణపై ఏడుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి పది రూపాయల జరిమానాను అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ శ్రీధరరావు విధించారు. ఆయన విద్యార్థులను మందలించారు కూడా. ఆయనటవును సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. కృష్ణమూర్తి ఆ విద్యార్థులపు అరెస్టు చేశారు. (స్వ.వి.)

రాష్ట్ర ప్రభుత్వాలు లేకుండా ఒక్క కేంద్రమేవుండేపద్ధతి: భారత్‌కు మేలని డి.ఎస్.రెడ్డి సూచన

హైదరాబాద్, ఆగస్టు 4: అమెరికాలో వలె భారత్‌లో కూడా, విడిగా రాష్ట్ర ప్రభుత్వాలేవి లేకుండా ఏకైక కేంద్రీకృత ప్రభుత్వం (యూనిటరీ పద్ధతి ప్రభుత్వం) ఏర్పాటు చేయటం మేలని ప్రముఖ విద్యావేత్త, ఉస్మానియా పూర్వ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి నిన్న సూచన చేశారు. డాక్టర్ రెడ్డి నిన్న ఇక్కడ మోతిలాల్ నెహ్రూ స్మారకోపన్యాసం చేశారు. ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై ఆయన యీ స్మారకోపన్యాసం ఇచ్చారు.

తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు వుంటున్న ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకి అనుగుణమైన ప్రభుత్వంకాదుఅన్నారు. ఈ రోజుల్లో చాలా అవరోధంగా చికాకులు కలిగించేదిగా వున్న దోరణి, లక్షణం ఏమిటంటే, దేశ ప్రయోజనాలకంటే, పార్టీ ప్రయోజనాలకి అధిక ప్రాధాన్యంఇస్తూ వుండటం, అని డాక్టర్ రెడ్డి తెలియచేశారు. ఈ దోరణి మూలాన్నే, అనేక పాశ్చాత్య దేశాల్లో ప్రజాస్వామ్యం నిష్ఫలం అయింది. గాంధీజీకి పాశ్చాత్య పద్ధతి ప్రజాస్వామ్యం పట్ల గురి వుండేదికాదు, అవిఆయన అన్నారు. అవినీతివంటి ఈనాటి శాల వెడుగులకి, పార్టీ ప్రభుత్వమే కారణం అని ఆయన అన్నారు. పైనవుండే పెద్దల మొదలుకొని యీ అవినీతి సర్వే సర్వత్రా సమాజ వ్యవస్థ నంతటినీ అట్టడుగు స్థాయివరకు చుట్టుముట్టిందని అన్నారు.

ఈ కారణంచేతనే, ఎక్కడ విధించబడిన రాష్ట్రపతిపాలనకు ప్రజలు వంత పిస్తున్నారు, అని ఆయన అన్నారు. రాజ్యాంగంలో కొంతకాలం రాష్ట్రాలలో తప్పనిసరిగా రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలనే నిర్బంధము పొందుపరచటం బాగుంటుందని కూడా ఆయన మాటవరసకి సూచించారు. అట్లాచేస్తే పరిపాలనా నిర్వహణ బాగుపడి ప్రజల సమస్యల పట్ల శ్రద్ధ వహించటం జరుగుతుందని, నష్టపోయేదల్లా కేవలం గవనకర్తలు— "లెజిస్లేటర్స్"— అనేవాళ్లు మాత్రమే అని, డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు.

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, ఆగస్టు 4: ఇన్నాళ్లుగా విపరీతంగా పెరిగివస్తున్న నేరు శనగపప్పు, నూనెల ధరలు ఈ వారం హఠాత్తుగా పడిపోయాయి. ఆదోని, బొంబాయి, కలకత్తాలలో కూడా భగ్గుమనింది. అధిక ధరలకు స్వస్తిపలికినట్లు బొంబాయిలో జరిగిన ఆందోళన కూడా ఈ పరిణామానికి కొంత కారణమైంది.

నేతి పీనట్సు ధర ఈ వారం రూ 353 నుండి రూ. 340కి పడిపోయింది. దక్షిణ ఆర్కాటు మార్కెట్లకు నేతికొరమాండల్ పప్పులరాక క్రమంగా పుంజుకొన్నది. ఈ మార్కెట్లలో నీటిధర రూ. 358 360 నుండి వారాంతానికి రూ. 325—335 తగ్గిపోయింది.

పానిక మార్కెట్లలో నూనె ధరలు, దాదాపు రూ. 50 దాకా పడిపోయాయి. వారం ప్రారంభంలో రూ.830—825నుండి వారాంతానికి రూ. 780—790కి ధరలు పడిపోయాయి. ఈ లోట మధ్యస్థాయి ధర రూ. 790.

వారాంతంలో ధరలు ఇలా వున్నాయి:—

పప్పులిప్పుడు:— నెల్లూరు సాదా (72 కె. జి.) రూ. 130 నుండి రూ. 135, కడప (75 కె. జి.) రూ. 140 నుండి నుండ రూ. 145, ఎం.డి. 20 (72 కె.జి) రూ. 117 నుండి రూ. 118 చిల్లరగా 2 పీటర్లు నెల్లూరుసాదా రూ. 3—10, కడప రూ. 3—00 నుండి రూ.3—25.

ఉప్పుడు బియ్యం:— శిరుమణి (75కెజి) రూ 110, పి. వో. 25, (75 కె.జి)రూ 100, ఏ. డి. టి. 8. (75 కె.జి) రుటు. 105, చిల్లరగా 2 పీటలర్కు శిరుమణి రూ. 2—25 నుండి2—50. కార్ రూ.2.10.

శనగలు:— (క్వింం) రూ, 205 నుండి రూ. 210.

శనగపప్పు:—(క్వింం) రూ. 236, చిల్లరగా పీటరు రూ. 2—20 నుండి రూ. 2—40.

బటాసీ:— (క్వింం) రూ. 225 నుండి రూ. 235.

బటాసి పప్పు:— (క్వింం) రూ. 215 చిల్లరగా పీటరు రూ.2—00

కందులు:—(క్వింం) గోండా ఎర్రవి. రూ 170 గుంటూరు ఎర్రవి రూ.180, విజయవాడ రూ. 170.

కందిపప్పు:— (90 కె. జి.) రూ. 200 నుండి రూ. 240, చిల్లరగా పీటరు రూ. 2—10 నుండి2—70.

మినుములు— (క్వింం) విజయవాడ రూ 193 నుండి రూ. 195 గుంటూరు రూ. 200 కటక్ రూ. 160.

మినపప్పు:— (90 కె. జి.) రూ.212 నుండి రూ. 225, చిల్లరగా పీటరు రూ. 2—35 నుండి రూ. 2—55.

పెసలు:— (క్వింం) తంజావూరు రూ. 205.

పెసరపప్పు:— (90 కె. జి.) రూ. 235 నుండి రూ. 250, చిల్లరగా పీటరు రూ. 2—50 నుండి రూ2—65.

మిరప :— (క్వింం) రామనాథపురం రూ. 530 నుండి రూ. 620 పారి రూ. 420 నుండి రూ. 440 చిల్లరగా కె. జి. రూ. 5—50 నుండి రు. 5—75.

నెల్లిల్లి:— (క్వింం) జాన్‌నగర్ సెద్దని రూ. 330 చిప్పని రూ. 270 చిల్లరగా కె. జి. రూ. 3—50 నుండి రూ. 4—00.

ధనియాలు— (క్వింం) గుంటూరు రూ. 270 నుండి రూ. 280, గుంతకల్లు 260. నుండి రూ. 270., చిల్లరగా కె.జి రూ. 3—00నుండి రూ.3—30.

చింతపండు:—(క్వింం) 73 స్పెషల్ రూ. 470 నుండి రూ. 490. 1వ రకం రూ 420 నుండి రూ. 430 రెండవరకం రూ. 400 నుండి రూ. 410. 72 1వరకం. రూ. 370 నుండి రూ. 380 రెండవరకం రూ. 350నుండి రూ.380, 71వ రకం రూ. 280 నుండి రూ. 300., రెండవ రకం రూ. 250 నుండి రూ. 260చిల్లరగా కె. జి. రూ. 3—50 నుండి రూ.4—75

బెల్లం:— (క్వింం) స్పెషల్ రూ.220 నుండి రూ. 3230. 1వ రకం రూ.200 నుండి రూ. 210. రెండవ రకం రూ.190 నుండి రూ. 195 చిల్లరగా కె. జి. రూ. 1—65 నుండి రూ. 2—30.

పసుపు:— (క్వింం) సేలం రూ. 485 నుండి రూ. 500, ఈరోడ్డు రూ.420 నుండి 440 చిల్లరగా కె. జి. రూ. 6.00.

కుంకుళ్లు:— (క్వింం) రూ. 200చిల్లరగా కె. జి. రూ 2—30 నుండి 2—40.

మీ ఆదర అభిమానములతో అభివృద్ధిగాంచిన మీ పప్పులుఘార్ పెనీ పారుములకు దండిగా యుండి

అమ్మకము

మంచి కండిషనులో ఉన్న 16 MM సౌండు ప్రొజెక్టరు [Bell&Howel, England] 16 M.M. ప్రొజెక్టరు పాటాపెల్స్ RCA. 918, 868, Excilar Bulbs, Projection Bulbs 1000 walt 250v. & 4v-75 A. వివరములకు : వన్డైర్ ఎలక్ట్రానిక్స్, సామరంగంచౌక్, విజయవాడ-1.

తప్పక చూడండి! మహాలక్ష్మి ప్రొడక్షన్స్ శనివారం-మనివారు కృష్ణకుమారి దర్శకత్వం బి.ఎస్.నారాయణ హీరో రంగారావు

తప్పక చూడండి! విజయవాడ: వినోదాలో 137 వ రోజు ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ తాతి-మనవడు నిర్మాత: కె. రాఘవ కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: దాసరి నారాయణరావు తారకరామంబేజీ

నేడే చూడండి! పెద్దలకు A జగమేమాయ

నేడే చూడండి! 109 వ రోజు జీవనతరంగాలు

విక్టోరియా నం: 203 గద్దార్ జంజీర్ చిత్రాలలో సంచలనం సృష్టించిన ప్రాణ్ వస్తున్నాడు! అల్లా నిర్మలా లలితా కె.కె. బాలాజీ లలితా

విద్యుకేషనల్

రేడియో మెకానిక్స్, స్టేషన్ మాస్టర్లు, టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. వివరములకు 20 పై. స్టాంపు పంపుము.

S.V.T.T. College, (Recognised) Nehru Nagar - 6th Line - Guntur-1

ఎల్.వి.ఎస్.డి. LSD శ్రీలోక సరవంతి (A) పెద్దలకు మాత్రమే. యస్. యస్. పిక్చర్స్

గమనిక:—ఈరోజు శేష్‌మహల్ (ఎ.సి.)లో పురజనుల కోరికపై 5 ఆటలు. ఆటల సమయములు: ఉ. 9—30 మ. 12—30 సా. 3 గం. సా. 6—30 రా. 9—30

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది! విజయవాడ — శేష్‌మహల్ (ఎ.సి.) వైజాగ్ — చిత్రాలయ గుంటూరు — రంగమహల్ రాజమండ్రి — కుమారి పిక్చర్‌ప్యాలెస్

హీరో కృష్ణ నటనా జీవితంలో... మరొక మైలురాయి! ఎమ్.బాలయ్య సమర్పణలో అద్భుత విజయవంతమైన నేరము శిక్ష దర్శకత్వం: కె.విశ్వనాథ్ సంగీతం: సత్యం

7—8—73 రాత్రి 9—30 గంటలకు వివిధ భారతి విజయవాడ (బి) హైదరాబాద్ (సి) కేంద్రములలో "నేరము శిక్ష" ప్రత్యేక రేడియో కార్యక్రమము వినండి!

నేడే చూడండి! ఏవిఎమ్ ప్రొడక్షన్స్ పుట్టినిల్లు మెట్టినిల్లు AVM PRODUCTIONS

నేడే చూడండి! జీవితాభిలాష మిత్రుల సహకారంతో నిర్మించిన మిత్రుల సహకారంతో నిర్మించిన జీవనతరంగాలు

నేడే చూడండి! బుల్లెబ్బాయి పెళ్లి

మీకు స్వాదము ప్రధానమైతే దాన్నే పొందండి ప్లేయర్స్ నేవీ బ్లూ యందు



అత్యధిక వెల: 50 పైసలకు 10 (స్థానిక పన్నులతో సహా)